# హదీథ్ – రెండవ స్థాయి

**[ తెలుగు ]**

# منهج الحديث - المستوى الثاني

[اللغة التلغو ]

**రబువ జాలియాత్**

الجاليات بالربوة


అనువాదం : - ముహమ్మద్ కరీముల్లాహ్

ترجمة: – محمد كريم الله

పునర్విమర్శ : షేఖ్ నజీర్ అహ్మద్

مراجعة: شيخ نذير أحمد



**రబువ జాలియాత్ - రియాద్**

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة بمدينة الرياض

**200٨ –142٩**



islamhouse.com

ISLAMIC PROPAGATION
OFFICE IN RABWAH
P.O. BOX 29465 ARRIYADH 11457
TEL: 014454900 - FAX: 014970126

المكتب التعاوني للدعوة
وتوعية الجاليات بالربوة
ص.ب ٢٩٤٦٥ الريـــــاض ١١٤٥٧
هاتـف ٠١٤٤٥٤٩٠٠– فاكـس ٠١٤٩٧٠١٢٦

# (الـحَـــــــدِيث- 1)

# అల్ హదీథ్ - 2

# Al-Hadeeth - 2

**Translated by**
**Muhammed Kareemullah**

**Verified by**
**Shaik Nazeer Ahmed &**
**Divya Quran Educational Foundation, Hyderabad.** www.teluguquran.com
Any Corrections, Comments or Suggestions, kindly send to www.islamhouse..com **or teluguwebmaster@gmail.com**

Name : ________________________ Contact No____________ Roll No: ______ Course:___

# పాఠ్యక్రమం

| వారం | విషయం | సమయం |
| --- | --- | --- |
| ١ | దైవ విశ్వాసుల మధ్య సహకారం | ٤٥ నిమిషాలు |
| ٢ | ఈర్ష్యాద్వేషాల నిషేధం | ٤٥ నిమిషాలు |
| ٣ | ఇస్లాం ధర్మం లంచమును నిషేధిస్తున్నది | ٤٥ నిమిషాలు |
| ٤ | నిజాయితీగా వాపసు చెయ్యటం | ٤٥ నిమిషాలు |
| ٥ | అవిధేయత మరియు అబద్ధపు సాక్ష్యం నిషేధింపబడినది | ٤٥ నిమిషాలు |
| ٦ | మోసం చేయటం నిషేధించబడినది | ٤٥ నిమిషాలు |
| ٧ | చాడీలుచెప్పటం(గీబహ్ చేయటం) నిషేధించబడినది | ٤٥ నిమిషాలు |
| ٨ | **మాధ్యమిక పరీక్షలు** | ٤٥ నిమిషాలు |
| ٩ | అపనిందలు వేయటం | ٤٥ నిమిషాలు |
| ١٠ | ఇరుగు పొరుగు (పొరుగింటి) వారి హక్కులు | ٤٥ నిమిషాలు |
| ١١ | అనవసరపు విషయాలజోలికి పోకూడదు | ٤٥ నిమిషాలు |
| ١٢ | ఇస్లాంలోని పరిశుభ్రత | ٤٥ నిమిషాలు |
| ١٣ | కపటుడి చిహ్నాలు | ٤٥ నిమిషాలు |
| ١٤ | దైవవిశ్వాసపు తియ్యటి మాధుర్యం | ٤٥ నిమిషాలు |
| ١٥ | పునర్విమర్శ | ٤٥ నిమిషాలు |

ఇస్లాం ధర్మం నేర్చుకోవటానికి చేసిన 4 నెలల ఈ ప్రయత్నంలో, నేను ఎంతవరకు సఫలీకృతమయ్యాను .................... ?

| తేదీ | పరీక్ష / హోంవర్కు - మొత్తం మార్కులు | పొందిన మార్కులు |
| --- | --- | --- |
| | | |
| | | |
| | | |

| | | |
|---|---|---|
| | | |

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

అనంత కరుణామయుడూ, అపారకృపాశీలుడూ అయిన అల్లాహ్ పేరుతో

## హదీథ్ :01

## దైవ విశ్వాసుల మధ్య సహకారం - التعاون بين المؤمنين

**حدّثنا أَبُو بَكْرِ بْنُ أَبِي شَيْبَةَ و أَبُو عَامِرٍ الأَشْعَرِيُّ . قالاَ: حَدَّثَنَا عَبْدُ اللّهِ بْنُ إِدْرِيسَ وَ أَبُو أُسَامَةَ وحَدَّثَنَا مُحَمَّدُ بْنُ الْعَلاَءِ ، أَبُو كُرَيْبٍ . حَدَّثَنَا ابْنُ الْمُبَارَكِ و ابْنُ إِدْرِيسَ وَ أَبُو أُسَامَةَ . كُلُّهُمْ عَنْ بُرَيْدٍ عَنْ أَبِي بُرْدَةَ عَنْ أَبِي مُوسَى قَالَ: قَالَ رَسُولُ اللّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ *"اَلْمُؤْمِنُ لِلْمُؤْمِنِ كَالْبُنْيَانِ، يَشُدُّ بَعْضُهُ بَعْضاً " * ثُمَّ شَبَّكَ بَيْنَ أَصَابِعِهِ** رواه صحيح البخاري

హద్దథనా అబూబక్రి అబ్ను అబి షయ్బత వ అబూ ఆమిరిన్ అల్ అష్అరియ్యు ఖాల హద్దథనా అబ్దుల్లాహి అబ్ను ఇద్రీస వ అబూ ఉసామత వ హద్దథనా ముహమ్మదు అబ్ను అల్ అలాయి అబూ కురైబిన్ హద్దథనా ఇబ్ను అల్ ముబారకి వ అబ్ను ఇద్రీస వ అబూ ఉసామత కుల్లుహుమ్ అన్ బురైదిన్ అన్ అబీ బుర్దత అన్ ఇబీ ముసా ఖాల, ఖాల రసూలుల్లాహి సల్లల్లాహు అలైహి వసల్లమ **"అల్ ముఃమిను లిల్ ముఃమిని కల్ బున్యాని యషుద్దు బఆదుహు బఆదన్" థుమ్మ షబ్బక బైన అశాబిఇహి.** రవాహ్ సహీ బుఖారి.

**అస్సనద్** (ఉల్లేఖకుల పరంపర) సహీ బుఖారీ హదీథ్ గ్రంధకర్త ← అబూబక్రి అబ్ను అబి షయ్బత ← అబూ ఆమిరిన్ అల్ అష్అరియ్యు ← అబ్దుల్లాహి అబ్ను ఇద్రీస ← అబూఉసామత ←అన్ బురైదిన్ ←అన్ అబీబుర్దత ← అన్ అబీముసా (రదిఅల్లాహుఅన్హు)← ప్రవక్త సల్లల్లాహుఅలైహి వసల్లం ప్రకటించారు.

**అల్ మతన్** (బోధించిన అసలు విషయం) **"ఒక విశ్వాసికి, మరొక విశ్వాసికి, మధ్య సంబంధం ఎంత దృఢంగా ఉండాలంటే ఒకరి వలన మరొకరికి బలం, శక్తి చేకూరాలి" తరువాత వారు తన చేతి వ్రేళ్ళను ఒకదానిలో మరొకటి జొప్పించటం ద్వారా అవి ఎంత బలంగా మారతాయో ప్రదర్శించారు.** సహీ బుఖారి హదీథ్ గ్రంధం.

## హదీథ్ వివరణ

పరస్పరం ఒకరికొకరు సహాయసహకారాలు అందించుకునే విశ్వాసులను ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకదానికొకటి బలాన్నిస్తూ కట్టడాన్ని (ఇంటిని) పటిష్టంగా ఉంచే వేర్వేరు ఇటుకరాళ్ళతో, ఇతర భాగాలతో పోల్చారు. ఎందుకంటే ఏ భవనమైనా (ఇల్లయినా) సరే దాని నిర్మాణం పూర్తియినదని మరియు నివాసయోగ్యంగా ఉందని చెప్పాలంటే, దానిలోని విభిన్న భాగాలు, కట్టడంలోని ఇటుకరాళ్ళు ఒకదానినొకటి గట్టిగా అంటిపెట్టుకుని ఉండి, భవనాన్ని దృఢ పర్చాలి. అలా కాని పక్షంలో, ఆ ఇంట్లోని గోడల్లో పగుళ్ళు వచ్చి కొంతకాలం తర్వాత మొత్తం భవనమే కూలిపోతుంది. ఒక ముస్లిం ఇతరుల తోడ్పాటు లేకుండా ఒక్కడే ఇస్లామీయ పద్ధతి ప్రకారం జీవించటం మరియు రోజువారి ఆరాధనలు చేయటం చాలా కష్టం.

## హదీథ్ ఉల్లేఖకుడి పరిచయం

అబు మూసా అబ్దుల్లాహ్ బిన్ ఖైస్ బిన్ ముస్లిం అల్ అష్అరీ ప్రసిద్ధి చెందిన సహచరులలో ఒకరు. కూఫా పట్టణంలో నివసించేవారు. 50వ హిజ్రీ సంవత్సరంలో చనిపోయారు.

## ఈ హదీథ్ యొక్క ప్రయోజనాలు (లాభాలు):

1- కట్టడం, ఇటుకరాళ్ళు వంటి మామూలు ఉదాహరణలు ఇవ్వటం వలన అసలు విషయం సులభంగా అర్థం అవుతుంది. అందులోని సారం కూడా తేలికగా తెలుస్తుంది.

2- ముస్లింల మధ్య సహాయసహకారములు ద్వారా వారి దైవవిశ్వసం (ఈమాన్) బలపడుతుంది మరియు వారిని బలవంతులుగా చేస్తుంది.

3- ముస్లిం ల మధ్య సహాయసహకారముల బంధం కోసం ప్రయత్నించాలి మరియు స్థాపించాలి.

## ప్రశ్నలు

1. ప్రజలు ఎలా సహాయసహకారాలందించుకోవాలి?
2. అబు మూసా అష్అరీ రదియల్లాహు అన్హు గురించి వ్రాయండి.
3. ఈ హదీథ్ ద్వారా సమాజానికి కలిగే ప్రయోజనాలు వ్రాయండి.

## హదీథ్ : 02

## ఈర్ష్యాద్వేషాల నిషేధం - تحريم التباغض والتحاسد

## మానవుల మధ్య శత్రుత్వం పెంపొందించే పగ, వైరం, ద్వేషం, ఈర్ష్య, అసూయ, ఓర్వలేనితనం మొదలైన చెడు(దుష్ట)గుణాలు ఇస్లాంలో అనుమతింపబడలేదు.

عَنْ أَنَسِ بْنِ مَالِكٍ رَضِيِ اللهُ عَنْهُ أَنَّ رَسُولُ اللِه صَلَّى اللهُ عَلَيهِ وَسَلَّمْ قَالَ: " لَا تَبَاغَضُوْا ، وَلَا تَحَاسَدُوْا ، وَلَا تَدَابَرُوْا، وَكُوْنُوْا عِبَادَ اللهِ إِخْوَانًا ، وَلَا يَحِلُّ لِمُسْلِمٍ أَنْ يَهْجُرَ أَخَاهُ فَوْقَ ثَلَاثَةِ أَيَّامٍ" متفق عليه

అన్ అనసిబ్నె మాలికిన్ రదియల్లాహు అన్హు - అన్నరసూలల్లాహి (సల్లల్లాహు అలైహి వసల్లమ్) ఖాల, **"లా తబాగదూ, వలా తహాసదూ, వలా తదాబరూ, వకూనూ ఇబాదల్లాహి ఇఖ్ వానా, వలా యహిల్లు లి ముస్లిమిన్, ఐఁయ్యహ్ జుర అఖాహు ఫౌఖ తలాతతి అయ్యామ్"** **ముత్తఫిఖున్ అలైహి**

అనస్ ఇబ్నె మాలికిన్ రదియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు - ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లమ్) ఇలా హితోపదేశం చేశారు "1. మీరు ద్వేషించుకోవద్దు. 2. మీరు అసూయ (ఈర్ష్య) పడవద్దు. 3. మీరు ఒకరికొకరు వీపు చూపుకోవద్దు (దూరం కావద్దు) మరియు అల్లాహ్ దాసులై సహోదరులుగా ఉండండి. తోటి సోదరులతో మూడు రోజులకంటే ఎక్కువగా (అయిష్టంతో) మాట్లాడకుండా ఉండడం ముస్లింలకు అనుమతింపబడలేదు" **(బుఖారి మరియు ముస్లిం హదీథ్ గ్రంథాలు)**

### హదీథ్ వివరణ

ఈ హదీథ్ ద్వారా ముస్లింలు తమలో తాము ఏవిధంగా సోదరభావంతో ప్రేమ, సామరస్యం (పొందిక), సానుభూతి(ఇతరుల దు:ఖంలో పాలుపంచుకోవడం) వంటి మంచి గుణాలు కలిగి ఉండాలో ప్రవక్త(సల్లల్లాహు అలైహి వసల్లమ్) మనకు బోధించారు. ఇంకా ఉన్నతమైన లక్షణాలకు పునాది అయినటువంటి మర్యాదపూర్వకమైన ప్రవర్తన ఎలా మనలను చెడు నడవడికకు దూరంగా ఉంచుతుందో, మన హృదయాలను ద్వేషం మరియు దురుద్దేశం నుంచి విముక్తి కలిగిస్తుందో తెలుపబడినది. నిష్కపటమైన మరియు పారదర్శకతతో కూడిన పరస్పర సోదరభావం అత్యున్నతమైన ఇస్లామీయ జీవన విధానానికి దారి చూపుతుంది. ఈ హదీథ్ ద్వారా తెలిసే మరొక ముఖ్య విషయం - కేవలం అల్లాహ్ కోసం మాత్రమే ఏర్పడిన ముస్లిం సోదరబంధం (పరస్పర సహాయానికి ఏర్పడిన సోదరబంధం) రక్తసంబంధం కంటే ఎంతో గొప్పది. అల్లాహ్ పై ఉన్న విశ్వాసం ఆధారంగా ఏర్పడటం వలన ఆ బంధంలో పూర్తి నిజాయితీ ఉంటుంది. ఇతరులకు నిస్వార్థసేవ చేయటం ద్వారా అల్లాహ్ ను ఇష్టపరచడానికి చేసే కృషి సఫలం కావటానికి, తోటివారికి కీడుచేసే పనులనే కాకుండా అటువంటి ఆలోచనలను కూడా తన దరిదాపులకు రాకుండా జాగ్రత్త పడతాడు. కాబట్టి **సరైన కారణం** లేకుండా తోటి ముస్లిం సోదరుడి నుండి 3 రోజులకంటే ఎక్కువగా అయిష్టతతో దూరంగా ఉండకూడదు. ఇక్కడ **సరైన కారణం** అంటే - చెడు అలవాట్లు ఉన్నవారికి

కావాలని దూరంగా ఉండటం వలన అతడు తను చేసే పాపకార్యాలను వదిలిపేస్తాడేమో లేదా అతని చెడు అలవాట్లు తనమీద ప్రభావం చూపుతాయోమో అనే భయం, కారణం.

**ఈ హదీథ్ అమలు చేయడం వలన కలిగే లాభాలు:** 1. ద్వేషం, అసూయ, పరోక్షంలో నిందించటం (చాడీలు చెప్పటం) తత్కాలావేశానికి వశం కావడం ఇస్లాం లో నిషేధించబడినది.

2. ఎట్టి పరిస్థితిలోను ఇతర ముస్లిం సోదరునికి హాని కలిగించకూడదు.

3. మూడు రోజులకంటే ఎక్కువగా ఒక ముస్లిం సోదరుని వెలి పెట్టడం నిషేధించబడినది.

4. సోదరత్వం మరియు ప్రగాఢ సంబంధం ముస్లింల మధ్య స్థిరపడాలి.

**ఈ హదీథ్ ఉల్లేఖకుని పరిచయం:-** ఈ హదీథ్ ను ఉల్లేఖించినవారి పేరు అనస్ ఇబ్నె మాలిక్ రదియల్లాహ అన్హు. వీరు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లమ్) సేవలో తన జీవితాన్ని గడిపారు. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లమ్) యొక్క హదీథ్ లు ఎక్కువగా ఉల్లేఖించిన వారిలో వీరి పేరు కూడా ఉంది.

## ప్రశ్నలు

1. లా _______, వలా _______, వలా _______, వకూనూ ఇబాదల్లాహి ఇఖ్ వానా, వలా _______ లిముస్లిమిన్, అయియ్యహ్ జర అఖాహు ఫౌఖ _______అయ్యామ్.
2. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లమ్) ఇలా హితోపదేశం చేశారు 1. మీలో ఒకరినొకరు ______కోకూడదు. 2. మీ మధ్య _______ ఉండకూడదు. 3. ఒకరినొకరు _____ చూపుకోవద్దు (దూరం కావద్దు).
3. ఏ ముస్లిం కూడా తోటి ముస్లిం సోదరుడితో _______రోజులకంటే ఎక్కువగా అయిష్టంతో దూరంగా ఉండడం (మాట్లాడకపోవడం) అనుమతింపబడలేదు.
4. ముస్లింలు తమలో తాము _______తో ప్రేమ, సామరస్యం (పొందిక), సానుభూతి (ఇతరుల దు:ఖంలో పాలుపంచుకోవడం) వంటి మంచి గుణాలు కలిగి ఉండాలి.
5. ఉన్నతమైన లక్షణాలకు పునాది ______________ ప్రవర్తన.
6. మర్యాదపూర్వకమైన ప్రవర్తన _______నడవడికకు దూరంగా ఉంచుతుంది.
7. మర్యాదపూర్వకమైన ప్రవర్తన హృదయంలోని ______ మరియు _____తొలగిస్తుంది.
8. నిష్కపటమైన మరియు పారదర్శకతతో కూడిన ______________అత్యున్నతమైన ఇస్లామీయ జీవన విధానానికి దారి చూపుతుంది.
9. కేవలం అల్లాహ్ కోసం మాత్రమే ఏర్పడిన ______బంధం (పరస్పర సహాయానికి ఏర్పడిన సోదరబంధం) _______సంబంధం కంటే ఎంతో గొప్పది.
10. కేవలం అల్లాహ్ కోసమే ఏర్పడిన సోదర బంధంలో పూర్తి _______ఉంటుంది.

## హదీథ్ :03

## ఇస్లాం ధర్మం లంచమును నిషేధిస్తున్నది - الإسلام يحرم الرشوة

حَدَّثَنَا عَبْدِ اللهِ، حَدَّثَنِي أَبِي، حَدَّ ثَنَا وَكِيعٌ، حَدَّ ثَنَا ابْنُ أَبِي ذِئْبٍ، عَنْ خَالِهِ الحْا رِثِ بْنِ عَبْدُ الرَّحْمَنْ، عَنْ أَبِي سَلَمَةَ بِنْ عَبْدُ الرَّحْمَنْ، عَنْ عَبْدُ اللهِ بْنُ عَمْرٍو قال:**"لَعَنَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ الرَّاشِي وَالمُرْتَشِي"**
**رواة مسند أحمد**

హద్దథనా అబ్దిల్లాహి, హద్దథని అబి , హద్దథనా వకీయున్, హద్దథనా ఇబ్ను అబి దిబిన్ , అన్ ఖాలిహి అల్ హారిథి ఇబ్ని అబ్దుర్రహ్మాన్, అన్ అబి సలమత బిన్ అబ్దుర్రహ్మాన్, అన్ అబ్దుల్లాహిబ్ను అమ్రిన్ ఖాల **"లఅన రసూలుల్లాహి** సల్లల్లాహు అలైహి వ సల్లమ **అర్రాషియ వల్ ముర్తషియ "** రవాహ్ ముస్నద్ అహమద్.

అస్సనద్ (ఉల్లేఖకుల పరంపర) ముస్నద్ అహమద్ హదీథ్ గ్రంథకర్త ← అబ్దిల్లాహి ← అబి ← వకీయున్ ← ఇబ్ను అబి దిఃబిన్ ← అన్ ఖాలిహి అల్ హారిథి ఇబ్ని అబ్దుర్రహ్మాన్ ← అన్ అబి సలమత బిన్ అబ్దుర్రహ్మాన్ ← అన్ అబ్దుల్లాహిబ్ను అమ్రిన్ (రదియల్లాహుఅన్హుమా) ← ప్రవక్త సల్లల్లాహుఅలైహి వసల్లం ప్రకటించారు

అల్ మతన్ (బోధించిన అసలు విషయం) **"లంచం ఇచ్చేవారు మరియు లంచం పుచ్చుకునే వారిపై నుండి 'అల్లాహ్ యొక్క కరుణ తొలిగి పోవుగాక' అని మరియు 'అల్లాహ్ యొక్క తిరస్కారం కలుగు గాక అని' రసూలుల్లా సల్లల్లాహు అలైహి వసల్లం శపించినారు".** ముస్నద్ అహమద్ హదీథ్ గ్రంథం

ఈ హదీథ్ ఉల్లేఖకుని పరిచయం - అబ్దుల్లాహ్ బిన్ అమర్ బిన్ అల్ ఆశ్ బిన్ వాయల్ అస్సహ్మి రదియల్లాహు అన్హుమా తన తండ్రి కంటే ముందుగా ఇస్లాం స్వీకరించారు.

## హదీథ్ వివరణ :

లంచం ఇచ్చేవారు అల్లాహ్ యొక్క దయాదాక్షిణ్యాలకు దూరం కావాలని మరియు అల్లాహ్ యొక్క కరుణాకటాక్షాలు వారిపై కురవకూడదని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం శపించినట్లుగా అబ్దుల్లాహ్ బిన్ అమర్ రదియల్లాహు అన్హుమా ఉల్లేఖించిన హదీథ్ ద్వారా మనకు తెలుస్తున్నది. అరబీభాషలోని **అర్రాషీ** అనే వ్యక్తి ఎవరంటే - ప్రేమాభిమానాలు, చనువు ప్రదర్శిస్తూ, ధనం, బంగారం, స్థలం, భవనం, తోట వంటి విలువైన కానుకలు బహుమతిగా ఇచ్చి, దానికి బదులుగా ఇతరుల హక్కును స్వయంగా పొందటానికి ప్రయత్నించేవాడు. ఈ విధంగా ఇతరుల హక్కును కొల్లగొట్టటానికి ప్రయత్నించటం ఇస్లాం ధర్మంలో నిషేధించబడినది. ఇదే విధంగా లంచం తీసుకునే వారిని కూడా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం శపించారు. ఎందుకంటే వారు అన్యాయంగా, అనైతికంగా సంపాదించటానికి ప్రయత్నిస్తున్నారు. ఇతరుల సంపదను హరాం (నిషిద్ధమైన) పద్ధతిలో స్వంతం చేసుకోవటానికి ప్రయత్నిస్తున్నారు. కాబట్టి ముస్లింలు ఇటువంటి సందేహాస్పదమైన పరిస్థితుల నుండి చాలా దూరంగా ఉండవలెను. ఈ విధంగా వారు అల్లాహ్ యొక్క కోపం నుండి, ఆగ్రహం నుండి తమను తాము రక్షించుకునే అవకాశం ఉన్నది.

## హదీథ్ ఆచరణ వలన కలిగే లాభాలు:

1) లంచం ఇచ్చేవారు, లంచం పుచ్చుకునే వారు అల్లాహ్ యొక్క దయాదాక్షిణ్యాల నుండి దూరం కావటం.
2) లంచాన్ని ఇస్లాం పూర్తిగా నిషేదిస్తున్నది. ఎందుకంటే ఇది సమాజానికి తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తుంది.

## హదీథ్ :04

## నిజాయితీగా వాపసు చెయ్యటం - أداء الأمانة

حدثنا أبُو كُرَيْبٍ، حدَّثنَا طَلْقُ بنُ غَنَّامٍ عنْ شَرِيكٍ وَ قَيْسٌ عَنْ أبي حَصِينٍ ، عَنْ أبي صَالحْ عَنْ أبي هُرَيْرَة قَالَ، قَالَ النَبِيّ صلَى الله عَليهِ وَسَلَّمَ "أدِّ الأمَانَةَ إلَى مَنِ أتَمَنَكَ ، وَلاَ تَخُنْ مَنْ خَانَكَ" رواه أحمد و أبوداود و التِّرْمِذِي

హద్దథనా అబు కురైబిన్ హద్దథనా తల్హు ఇబ్ను గన్నామిన్ అన్ షరీకిన్ వ ఖైసున్ అన్ అబి హసీనిన్ అన్ అబి శాలహ్ అన్ అబి హురైరత ఖాల, ఖాలన్నబియ్యి సల్లల్లాహు అలైహి వ సల్లమ **"అద్ది అల్ అమానత ఇలా మని తమనక, వలాతఖున్ మన్ ఖానక"**. రవాహ్ అహమద్, అబుదావూద్, తిర్మిది .

అస్సనద్ (ఉల్లేఖకుల పరంపర) అహమద్, అబుదావూద్, తిర్మిది హదీథ్ గ్రంధకర్తలు ← అబు కురైబిన్ ← తల్హు ఇబ్ను గన్నామిన్ ← అన్ షరీకిన్ ← ఖైసున్ అన్ అబి హసీనిన్ ← అబి శాలహ్ ← అబి హురైరత (రదియల్లాహుఅన్హు) ← ప్రవక్త సల్లల్లాహుఅలైహి వసల్లం ప్రకటించారు.

అల్ మతన్ (బోధించిన అసలు విషయం) **"ఏదైతే నమ్మకంతో మీ దగ్గర ఉంచబడినదో, దానిని వారికే నిజాయితితో తిరిగి అప్పగించండి. మరియు ఎవరైతే మిమ్మల్ని మోసగించారో వారిని మీరు తిరిగి మోసగించవద్దు "** (అంటే మోసగాళ్ళతో కూడా నిజాయితి తోనే వ్యవహరించ వలెను). అహమద్, అబుదావూద్, తిర్మిది హదీథ్ గ్రంధాలు

**ఉల్లేఖకుని పరిచయం:** అబు హురైరా రదియల్లాహు అన్హు పూర్తి పేరు అబ్దుర్రహ్మాన్ బిన్ సఖర్ అద్దౌసీ. ఆయన 7వ హిజ్రీ సంవత్సరంలో ఖైబర్ విజయం సందర్భంగా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సహచర్యంలోనికి చేరినారు. ఎక్కువ హదీథ్ లను జ్ఞాపకం ఉంచిన వారిలో సహచరులలో (సహాబాలలో) ఒకరు.

## హదీథ్ వివరణ

నమ్మకంగా మీ దగ్గర ఉంచిన వస్తువును, నిజాయితీగా దాని యజమానికి తిరిగి ఇచ్చివేయమని (వాపసు చేయమని) ఈ హదీథ్ ద్వారా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశిస్తున్నారు. వాడుకోవటానికి తీసుకున్న పనిముట్లయినా, తాకట్టు పెట్టిన వస్తువులైనా సరే ఈ ఆజ్ఞ వర్తిస్తుంది. వీటిని కూడా చాలా జాగ్రత్తగా, నమ్మకంగా వాటి యజమానికి తిరిగి ఇవ్వవలెను. ఇస్లాం ధర్మంలో నిజాయితీకి చాలా ఉన్నత స్థానమున్నది.

నిజాయితీకి ఉన్న అత్యంత ప్రాధాన్యత దృష్ట్యా ప్రతి ముస్లిం దీనిని తప్పని సరిగా, సీరియస్ గా పాటించవలెను. నిజాయితీగా ఉండటం వలన ప్రజలు గౌరవిస్తారు. ప్రజలు నిజాయితీ పరులపై నమ్మకం ఉంచుతారు, వారిపై భరోసా ఉంచుతారు. బంధుమిత్రులు వారిని గౌరవాభిమానాలతో చూస్తారు. ఉదాహరణకు నిజాయితీగా ఇతరుల హక్కులను పూర్తిచేసే ఉపాధ్యాయులు, గురువులు ప్రతిచోట ఆదరించబడతారు. వారు అల్లాహ్ తరుపు నుండి మరియు అక్కడి ప్రజల తరుపు నుండి తెలుపబడే కృతజ్ఞతలు స్వీకరించటానికి అర్హులు. అలాగే నిజాయితీగా విద్యనభ్యసించే విద్యార్థి కూడా నిజాయితీ పరుడిగా గుర్తింపు పొందుతాడు. ఇతరుల వస్తుసామగ్రిని, ధనసంపదలను కాపాడి, వారికి చేర్చే వాడు కూడా తన నిజాయితీకి సరైన పుణ్యాలు పొందుతాడు. ఎవరైతే నిజాయితీగా జీవించరో, ఇతరుల వస్తువులను నిజాయితీగా తిరిగి ఇవ్వాలని ప్రయత్నించరో, వారు ప్రజల దృష్టిలో చులకనైపోతారు. మరియు అల్లాహ్ తరుపు నుండి కఠిన శిక్షలకు గురువుతారు.

అతడు ఉద్యోగస్తుడైతే, అతడి ఉద్యోగం ఏదో ఒకరోజున పోతుంది. వ్యాపారస్తుడైతే, ప్రజలలో నమ్మకం పోగొట్టుకుంటాడు. కాబట్టి ప్రతి ముస్లిం, తన దగ్గర ప్రజలు ఉంచిన వాటిని, వాటి వాటి యజమానులకు జాగ్రత్తగా చేర్చవలెను. వాటికి ఎటువంటి నష్టం గాని, అపాయం గాని చేకూర్చకూడదు. వస్తుసామగ్రి మాత్రమే కాకుండా, ఇతరుల రహస్యాలను, వ్యవహారాలను, గౌరవ మర్యాదలను కూడా నిజాయితీగా కాపాడ వలెను. ఇతరులతో సంప్రదాయబద్ధంగా, వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా కలిసిమెలిసి పూర్తి నిజాయితీతో జీవించవలెను. ఎందుకంటే ఎవరి దగ్గరైతే నిజాయితీ ఉండదో, వారి దగ్గర దైవవిశ్వాసం (ఈమాన్) కూడా ఉండదు.

## ఈ హదీథ్ వలన కలిగే లాభాలు

1 ) నమ్మకంగా ఉంచబడిన దానిని, దాని యజమాని వద్దకు జాగ్రత్తగా తిరిగి చేర్చటం తప్పని సరి బాధ్యత.
2) నిజాయితీగా వాపసు చెయ్యక, మోసం చేసేవారితో బదులుగా మోసం చెయ్యడం నిషేధించబడినది.

## హదీథ్: 05

تحريم العقوق وشهادة الزور

## అవిధేయత మరియు అబద్ధపు సాక్ష్యం నిషేధించబడినది

حَدَّثَنِي عَمْرُو بْنَ مُحَمَّدُ بْنُ بُكَيرِ بْن مُحَمَّدٍ النَّاقِدُ . حَدَّثَنَا إِسْمَاعِيلُ بْنُ عُلَيَّةَ عَنْ سَعِيدٍ الْجُرَيْرِيِّ . حَدَّثَنَا عَبْدُ الرَّحْمٰنِ بْنُ أَبِي بَكْرَةَ عَنْ أَبِيهِ قَالَ: كُنَّا عِنْدَ رَسُولِ اللهِ صلَّى اللهُ عَلَيْهِ وَ سلَّمَ فَقَالَ: " أَلا أُنَبِّئُكُمْ بِأَكْبَرِ الْكَبَائِرِ؟ ثَلاَثاً: الإِشْرَاكُ بِاللَّهِ. وَعُقُوقُ الْوَالِدَيْنِ. وَشَهَادَةُ الزُّورِ، أَوْ قَوْلُ الزُّورِ "

وَكَانَ رَسُولُ اللَّهِ صَلَّىاللَّهُ عَلَيْهِ وَ سَلَّمَ مُتَّكِئًا فَجَلَسَ. فَمَا زَالَ يُكَرِّرُهَا حَتَّى قُلْنَا: لَيْتَهُ سَكَتَ

! : متفق عليه

హద్దథని అమ్రు ఇబ్న ముహమ్మదు ఇబ్ను బుకైరి ఇబ్ని ముహమ్మదిన్ అన్నాఖిదు, హద్దథనా ఇస్మాయీలు ఇబ్ను ఉలైయ్యత అన్ సయీదిన్ అల్ జురైరియ్యి, హద్దథనా అబ్దుర్రహ్మాని ఇబ్ను అబి బకరత అన్ అబిహి ఖాలా కున్నా ఇంద రసూలుల్లాహి సల్లల్లాహు అలైహి వసల్లమ ఫఖాల **"అలా ఉనబ్బిఉకుమ్ బిఅక్బరి అల్ కబాయిరి థలాథ, అల్ ఇష్రాకు బిల్లాహి, వ ఉఖూఖుల్ వాలిదైని, వ షహాదతుర్జ్జూరి, అవ్ ఖౌలుర్జ్జూరి"** వ కాన రసూలుల్లాహి సల్లల్లాహు అలైహి వసల్లమ ముత్తకిఅన్ ఫజలస ఫమా ర్జాల యుకర్రిరుహా హత్తా ఖుల్నా లైతహు సకత! ముత్తఫఖున్ అలైహ్

అస్సనద్ (ఉల్లేఖకుల పరంపర) సహీబుఖారీ మరియు సహీముస్లిం హదీథ్ గ్రంధకర్తలు ← అమర్ ఇబ్ను ముహమ్మద్ ఇబ్ను బుకైరి ఇబ్ని ముహమ్మదిన్ అన్నాఖిదు ← ఇస్మాయీలు ఇబ్ను ఉలైయ్యత అన్ సయీదిన్ అల్ జురైరియ్యి ← అబ్దుర్రహ్మాన్ ఇబ్ను అబి బకరత ← అబి బకరత (రదియల్లాహుఅన్హు) ← అల్లాహ్ యొక్క ప్రవక్త సల్లల్లాహుఅలైహి వసల్లం హితోపదేశం.

అల్ మతన్ (బోధించిన అసలు విషయం) - ఒకసారి మేము అల్లాహ్ యొక్క ప్రవక్త సన్నిధిలో ఉన్నాము, అప్పుడు వారు**"ఘోరాతి ఘోరమైన పాపముల గురించి మీకు తెలుపనా? అవి మూడు - 1) అల్లాహ్ కు భాగస్వామ్యం కల్పించటం. 2) తల్లిదండ్రులకు అవిధేయత చూపటం. 3) అబద్దపు సాక్ష్యం పలకటం" అని బోధించారు.** అప్పటి వరకు ఏటవాలుగా ఒకవైపు ఒరిగి కూర్చుని ఉన్న దైవప్రవక్త, ఒకేసారి నిటారుగా కూర్చున్నారు మరియు వారు ఆ మాటలనే మళ్ళీమళ్ళీ "అలా పలకటం ఆపివేసి, నిశ్శబ్దంగా ఉంటే ఎంత బాగుండును" అని మేము కోరుకునేటంతటి వరకు అనేక సార్లు పలికారు. ముత్తఫఖున్ అలైహ్

## హదీథ్ వివరణ

ఘోరమైన మహాపాపములు అనేకం ఉన్నాయి మరియు అన్నింటి కంటే ఘోరాతిఘోరమైన మహాపాపం - 'అల్లాహ్ కు అతడి దివ్యకార్యములలో లేక అతడిని ఆరాధించటంలో లేక అతడి శుభమైన నామములలో లేక అతడి అత్యున్నతమైన గుణములలో భాగస్వామిని కల్పించటం.' ఇస్లాం ధర్మంలో ఇది అత్యంత ఘోరాతి ఘోరమైన మహాపాపం గనుక, దైవప్రవక్త ఈ మహాపాపంతో మొదలుపెట్టారు. ఆ తర్వాత, వారు తల్లిదండ్రులకు అవిధేయత చూపటం అనే మరో ఘోరమైన మహా పాపం గురించి తెలిపారు. తల్లిదండ్రులకు అవిధేయత చూపే ప్రజలు భయంకర శిక్ష అనుభవిస్తారని అల్లాహ్ హెచ్చరించెను. బాల్యం నుండి జాగ్రత్తగా, కరుణతో పెంచి పోషించినందుకు, ప్రతి ఒక్కరు తమ తల్లిదండ్రులను తప్పనిసరిగా గౌరవించవలెను, మర్యాదగా చూడవలెను. మరియు వినయవిధేయతలతో, నమ్రతగా వారితో మెలగమని అల్లాహ్ మనల్ని

ఆదేశించెను. మరియు వారికి అవిధేయత చూపటాన్ని అల్లాహ్ నిషేధించెను. ఖుర్ఆన్ సూరహ్ అల్ ఇస్రా 17: 23-24 లోని క్రింది వచనాలు-

"నీ ప్రభువు ఇలా నిర్ణయించాడు: మీరు కేవలం ఆయనను తప్ప మరెవ్వరినీ ఆరాధించకండి. తల్లిదండ్రులతో మంచిగా వ్యవహరించండి. ఒకవేళ మీ వద్ద వారిలో ఒకరు గాని ఇద్దరు గాని ముసలివారై ఉంటే, వారి ముందు విసుగ్గా "ఉఫ్ (లేక ఛీ)" అని కూడా అనకండి. వారిని కసురుకుంటూ సమాధానం ఇవ్వకండి. వారితో మర్యాదగా మాట్లాడండి. మృదుత్వమూ, దయ కలిగి, వారి ముందు వినమ్రులై ఉండండి. ఇలా ప్రార్థిస్తూ ఉండండి "యా రబ్ (ఓ ప్రభూ)! వారిపై కరుణ జూపు, బాల్యంలో వారు నన్ను కారుణ్యంతో, వాత్సల్యంతో పోషించినట్లు"

ప్రతి ముస్లిం తప్పనిసరిగా తన తల్లిదండ్రుల మాట వినవలెను, వారికి విధేయత చూపవలెను, వారిని గౌరవించవలెను. ఎందుకంటే పాపపు పని చేయమని ఆదేశించనంత వరకు, వారు చెప్పినట్లు నడుచుకోవటం మీ బాధ్యత. వారికి అవిధేయత చూపటం ఇస్లాం ధర్మంలో పూర్తిగా నిషేధించబడినది.

మరొక నిషేధింపబడిన పని - అబద్ధపు సాక్ష్యం ఇవ్వటం మరియు నిజం పలకటం నుండి కావాలని (సంకల్ప పూర్వకంగా) దూరంగా పోవటం. అబద్ధం చెప్పటం మరియు అబద్ధపు సాక్ష్యం ఇవ్వటం అనే తీవ్రమైన తప్పు గురించి తన సహచరులకు బోధించటంలో దైవప్రవక్త ఎక్కువ ధ్యాస చూపేవారు. ఎందుకంటే మాట జారటం నాలుకకు చాలా తేలికైన పని మరియు ప్రజలు ఈ భయంకరమైన మహాపాపం గురించి తరచుగా అజాగ్రత్త వహిస్తారు. ఈ ఘోరమైన మహాపాపానికి అసూయ, ఓర్వలేని తనం, ద్వేషం, ఈర్ష్య, శత్రుత్వం, దుష్టభావం, పగ వంటి అనేక చెడు విషయాలు కారణం కావచ్చును. 'ఈ హెచ్చరికను ఇక ఆపరేమో' అని తోటి సహచరులు అనుకునే వరకు దైవప్రవక్త దీనిని అనేక సార్లు పలికారు.

కాబట్టి ముస్లింలు అల్లాహ్ యొక్క ఆగ్రహానికి మరియు కఠినశిక్షకు గురిచేసే ఈ ఘోరాతి ఘోరమైన ఈ మహాపాపములలో ఏ ఒక్కటీ చేయకుండా జాగ్రత్త వహిస్తూ, తమను తాము కాపాడుకోవలెను మరియు ఇతరులను కూడా కాపాడటానికి ప్రయత్నించవలెను.

## ఈ హదీథ్ యొక్క ప్రయోజనాలు (లాభాలు):

1- దైవప్రవక్త తన సహచరులకు బోధించిన మార్గదర్శకత్వం మరియు హితవులు మొత్తం మానవజాతికి కూడా వర్తిస్తాయి, వాటిని ఆచరిస్తే తప్పక ప్రయోజనం కలుగుతుంది.

2- అల్లాహ్ కు భాగస్వామ్యం కలిగించటం మరియు తల్లిదండ్రులకు అవిధేయత చూపటం నిషేధించబడినది.

3- అబద్ధం చెప్పటం మరియు తప్పుడు సాక్ష్యం ఇవ్వటం నిషేధించబడినది.

4- దైవప్రవక్త పై వారి సహచరులు చూపించిన భక్తి మరియు దైవప్రవక్తను చికాకు పెట్టకుండా సహనంతో ప్రవర్తించటం ద్వారా సహచరులలోని గొప్ప లక్షణాలు తెలుస్తున్నాయి.

## ప్రశ్నలు

1. దైవప్రవక్త తెలిపిన ఘోరాతిఘోరమైన మహాపాపములు ఎన్ని? అవి ఏవి?
2. అబద్ధం చెప్పటం లేక తప్పుడు సాక్ష్యమివ్వటానికి గల కారణాలేమిటి?
3. తల్లిదండ్రుల కోసం మనం ఏమని ప్రార్థించవలెను?(ఖుర్ఆన్ ఆధారంగా)
4. ఈ హదీథ్ ద్వారా మీరు గ్రహించిన విషయాలేమిటి?
5.

## హదీథ్ :06

## మోసం చేయటం నిషేధించబడినది -تحريم الغش

حَدَّثَنِي يَحْيَىٰ بْنُ أَيُّوبَ وَ قُتَيْبَةُ وَ ابْنُ حُجْرٍ . جَمِيعا عَنْ إِسْمَاعِيلَ بْنِ جَعْفَرٍ . قَالَ ابْنُ أَيُّوبَ : حَدَّثَنَا إِسْمَاعِيلُ . قَالَ: أَخْبَرَنِي الْعَلاَءُ عَنْ أَبِيْهِ، عَنْ أَبِي هُرَيْرَةَ " أَنَّ رَسُولَ اللّهِ مَرَّ عَلَى صُبْرَةِ طَعَامٍ، فَأَدْخَلَ يَدَهُ فِيهَا، فَنَالَتْ أَصَابِعُهُ بَلَلاً،فَقَالَ: مَا هذَا يَا صَاحِبَ الطَّعَامِ ؟ قَالَ: أَصَابَتْهُ السَّمَاءُ يَا رَسُولَ اللّهِ ! قَالَ: أَفَلاَ جَعَلْتَهُ فَوْقَ الطَّعَامِ كَيْ يَرَاهُ النَّاسُ، "مَنْ غَشَّ فَلَيْسَ مِنِّي " رواة صحيح مسلم

హద్దథని యహ్యా ఇబ్ను అయ్యూబ వ ఖుతైబతు వ ఇబ్ను హుజ్రిన్, జమీఆన్ అన్ ఇస్మాయీల ఇబ్ని జాఫరిన్, ఖాల ఇబ్ను అయ్యూబ, హద్దథనా ఇస్మాయీలు, ఖాల అఖ్బరనీ అల్ అలాఉ అన్ అబీహి, అన్ అబీ హురైరత **అన్న రసూలుల్లాహి మర్ర అలా శుబ్రతి తఆమిన్, ఫఅద్ఖల యదహు ఫీహా, ఫనాలత్ అశాబిఉహు బలలన్, ఫఖాల "మాహాదా యా శాహిబత్తాఆమి"? ఖాల "అశాబత్ హుస్సమాఉ యా రసూలల్లాహ్" ఖాల "అఫలా జఅల్తహు ఫౌఖ అత్తఆమి కై యరాహు అన్నాసు, మన్ గష్ష ఫలైస మిన్నీ"** రవాహ్ సహీ ముస్లిం.

అస్సనద్ (ఉల్లేఖకుల పరంపర) సహీ ముస్లిం హదీథ్ గ్రంధంకర్త ← యహ్యా ఇబ్ను అయ్యూబ ← ఖుతైబతు వ ఇబ్ను హుజ్రిన్ ← జమీఆన్ అన్ ఇస్మాయీల ఇబ్ని జాఫరిన్ ← ఇబ్ను అయ్యూబ ← ఇస్మాయీలు ← అల్ అలాఉ అన్ అబీహి ← అబీ హురైరత (రదియల్లాహుఅన్హు) ← అల్లాహ్ యొక్క ప్రవక్త సల్లల్లాహుఅలైహి వసల్లం హితోపదేశం.

అల్ మతన్ (బోధించిన అసలు విషయం) ఒకసారి అల్లాహ్ యొక్క ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆహార ధాన్యపు గుట్ట దగ్గర నుండి పోవటము జరిగినది, అప్పుడు వారు తమచేతిని ఆధాన్యం లోనికి జొప్పినారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం యొక్క చేతివ్రేళ్ళకు తేమ తగిలినది(నీటితో తనవ్రేళ్ళు తడిసిపోయినవి) అప్పుడు వారు ఆహర ధాన్యం విక్రయించే వాడితో "ఏమిటి ఇది?" అని అడిగినారు. అతను ఇలా జవాబు చెప్పినాడు "ఓ అల్లాహ్ యొక్క ప్రవక్తా! ఇది ఆకాశం నుండి కురిసిన వర్షం వలన నెమ్ము అయినది". అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రశ్నించినారు, "నీవు ఈ తడిసిన ధాన్యమును అందరికి కనపడే విధంగా పైన ఎందుకు ఉంచలేదు?, దానిని ప్రజలందరు చూడగలిగేవారు కదా! **ఎవరైతే మోసం చేస్తాడో అతడు నావాడు కాజాలడు**". సహీ ముస్లిం హదీథ్ గ్రంధం.

## ఉల్లేఖకుని పరిచయం:

అబు హురైరా రదియల్లాహు అన్హు పూర్తి పేరు అబ్దుర్రహ్మాన్ బిన్ సఖర్ అద్దౌసీ. ఆయన 7వ హిజ్రీ సంవత్సరంలో ఖైబర్ విజయం సందర్భంగా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సహచర్యంలోనికి చేరినారు. ఎక్కువ హదీథ్ లను జ్ఞాపకం ఉంచిన వారిలో సహచరులలో (సహాబాలలో) ఒకరు.

## హదీథ్ :07

## చాడీలు చెప్పటం నిషేధించబడినది - تحريم النميمة

حدّثنا مُحَمَّدُ بْنُ الْمُثَنَّى وَ ابْنُ بَشَّارٍ قَالاَ: حَدَّثَنَا مُحَمَّدُ بْنُ جَعْفَرٍ حَدَّثَنَا شُعْبَةُ . سَمِعْتُ أَبَا إِسْحَـاقَ يُحَدِّثُ عَنْ أَبِي الأَحْوَصِ عَنْ عَبْدِاللّهِ بْنِ مَسْعُودٍ قَالَ:" إِنَّ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَ سَلَّمَ قَالَ: أَلاَ أُنَبِّئُكُمْ مَا الْعَضْهُ؟ هِيَ النَّمِيمَةُ الْقَالَةُ بَيْنَ النَّاسِ." رواة صحيح مسلم

హద్దథనా ముహమ్మద్ ఇబ్ను అల్ ముథన్న వ ఇబ్ను బష్షారిన్ ఖాల హద్దథనా ముహమ్మద్ ఇబ్ను జఅఫిన్ హద్దథనా షుఅబతు సమియ్ తు అబా ఇస్హాఖ యుహద్దిథు అన్అబి అల్అహ్వశి అన్ అబ్దిల్లాహ్ ఇబ్ని మస్ఊదిన్ ఖాల, ఇన్న రసూలుల్లాహి సల్లల్లాహు అలైహి వ సల్లమ ఖాల **"ఆలా ఉనబ్బి ఉకుమ్ మా అల్ అద్హు? హియన్నమీమతు అల్ ఖాలతు బైనన్నాసి"** రవాహ్ సహీ ముస్లిం.

అస్సనద్ (ఉల్లేఖకుల పరంపర) సహీ ముస్లిం హదీథ్ గ్రంథంకర్త ← ముహమ్మద్ ఇబ్ను అల్ ముథన్న← ఇబ్ను బష్షారిన్← ముహమ్మద్ ఇబ్ను జఅఫిన్ ← షుఅబతు ← అబా ఇస్హాఖ ← అబి అల్అహ్వశి ← అబ్దిల్లాహ్ ఇబ్ని మస్ఊదిన్ (రదియల్లాహుఅన్హు) ← ప్రవక్త సల్లల్లాహుఅలైహి వసల్లం హితోపదేశం.

అల్ మతన్ (బోధించిన అసలు విషయం) అల్లాహ్ యొక్క ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిశ్చయంగా ఇలా ఉపదేశించినారు. **"మీకు అల్ అద్హు అంటే ఏమిటో తెలుపనా? అది మానవుల మధ్య చాడీలు విస్తరింప చేయడము".** సహీ ముస్లిం హదీథ్ గ్రంధం.

**హదీథ్ ఉల్లేఖకుని పరిచయం** - ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం యొక్క ఇస్లాం ధర్మం సందేశాన్ని ప్రారంభంలోనే స్వీకరించిన వారిలో ఉత్తమములలో అబ్దుల్లాహ్ ఇబ్నె మస్ఊద్ రదియల్లాహు అన్హు ఒకరు. వీరు ప్రముఖ ధర్మనిష్ఠాపరుల, ఖుర్ఆన్ పారాయణుల, ధర్మజ్ఞానకోవిదుల ప్రసిద్ధులలో ఒకరు. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం దగ్గర దాదాపుగా 70 ఖుర్ఆన్ అధ్యాయాలను కంఠస్థం చేసారు. 32వ హిజ్రీ సంవత్సరంలో, 60 సంవత్సరాల వయస్సులో మదీనా పట్టణంలో వీరు మరణించారు.

## హదీథ్ వివరణ

ఇస్లాం ధర్మం ప్రజలకు పరస్పర ప్రేమాభిమానాలతో, సోదర భావంతో, కలిసిమెలిసి ఆదర్శవంతంగా జీవితం గడపే మంచి మార్గం వైపునకు దారిచూపుతున్నది. ఇంకా పరస్పర వైషమ్యాలు, ఈర్ష్యాద్వేషాలు, కోపతాపాలు, భేదాలు కూడదని నివారిస్తున్నది. ప్రజల మధ్య ప్రేమాభిమానాలను తుడిచిపెట్టి, వారిలో సంఘీభావాన్ని, కలిసిమెలిసి జీవించటాన్ని ముక్కలుముక్కలు చేసే అత్యంత ప్రమాదకరమైన దురలవాటు చాడీలు చెప్పటం. దీని వలన ప్రజల హృదయాలలో కోపతాపాలు భగ్గుమంటాయి. ఒకరినొకరు అసహ్యించుకోవటం మొదలవుతుంది. మంత్రగాళ్ళు సంవతర్సరకాలంలో లేపలేని అలజడిని, అపోహలను, అల్లర్లను ఒక్కోసారి చాడీలు మరియు అబద్ధాలు చెప్పేవారు కేవలం ఒక గంటలోనే లేపుతారు. కాబట్టి, ధర్మవిద్య నేర్చుకునే సోదరులారా! మీరేదైనా విషయం విన్నప్పడు దానిలోని సత్యాసత్యాలను, నిజానిజాలను, వాస్తవాలను బాగా పరిశోధించ వలెను, పరిశీలించ వలెను మరియు, పరీక్షించ వలెను. తెలిసిన వారు చెబుతున్నారు కాదా అని గ్రుడ్డిగా నమ్మరాదు. కేవలం సందేహం మరియు అనుమానం మీద ఆధార పడవద్దు. ఖుర్ఆన్ లోని అల్ హుజురాత్ అనే అధ్యాయంలో ౬వ వచనంలో అల్లాహ్ ఇలా ఆదేశిస్తున్నాడు -

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا إِنْ جَاءَكُمْ فَاسِقٌ بِنَبَإٍ فَتَبَيَّنُوا أَنْ تُصِيبُوا قَوْمًا بِجَهَالَةٍ فَتُصْبِحُوا عَلَى مَا فَعَلْتُمْ نَادِمِينَ(٦)

దైవవిశ్వాసులారా! ఎవరైనా దుర్మార్గుడు మీ వద్దకు ఏదైనా సమాచారాన్ని తీసుకువస్తే, నిజానిజాలు విచారించి తెలుసుకోండి. అలా చేయకపోతే, మీకు తెలియకుండానే మీరు ఏదైనా వర్గానికి నష్టం కలిగించవచ్చు, తర్వాత చేసినదానికి పశ్చాత్తాప పడవలసి రావచ్చు.

కాబట్టి ఎల్లప్పడూ చాడీలు చెప్పేవారితో చాలా జాగ్రత్తగా ఉండండి. అంటువంటి వారికి సమాజంలో గౌరవమర్యాదలు ఉండవు. ఇంకా అటువంటి వారిలో మంచి నడవడిక కూడా ఉండదు. అటువంటి వారి యొక్క ఏకైక లక్ష్యం ప్రజలు కష్టం కలిగించటం మరియు బాధలకు గురిచేయటం. ఎదుటి వారు కష్టనష్టాలలో కూరుకు పోవటం చూసి సంతోషపడతారు. అటువంటి నుండి అల్లాహ్ మమ్ముల్ని కాపాడు గాక! ఆమీన్.

## ఈ హదీథ్ వలన కలిగే లాభాలు:

1) చాడీలు చెప్పటం మరియు అపవాదాలు వేయటం హరామ్, ఇస్లాం ధర్మం పూర్తిగా నిషేధించినది.

2) చాడీలు చెప్పటమనేది అత్యంత ఘోరమైన పాపాలలో పరిగణించబడుతుంది.

# మాధ్యమిక పరీక్షలు

## హదీథ్ : 08

# అపనిందలు వేయటం - تحريم الغيبة

حَدَّثَنَا يَحْيَىٰ بْنُ أَيُّوبَ وَ شَيْبَةَ وَ ابْنُ حُجْرٍ قَالُوا: حَدَّثَنَا إِسْمَاعِيلُ عَنِ الْعَلاَءِ عَنْ أَبِيهِ، عَنْ أَبِي هُرَيْرَةَ

أَنَّ رَسُولَ اللَّهِ قَالَ " أَتَدْرُونَ مَا الْغِيبَةُ؟ " قَالُوا "اللَّهُ وَرَسُولُهُ أَعْلَمُ" قَالَ "ذِكْرُكَ أَخَاكَ بِمَا يَكْرَهُ" قِيلَ " أَفَرَأَيْتَ إِنْ كَانَ فِي أَخِي مَا أَقُولُ؟ " قَالَ " إِن كَانَ فِيهِ مَا تَقُولُ، فَقَدِاغْتَبْتَهُ. وَإِنْ لَمْ يَكُنْ فِيهِ، فَقَدْ بَهَتَّهُ " رواة صحيح مسلم

హద్దథనా యహ్యా ఇబ్ను అయ్యూబ వ షీబత వ ఇబ్ను హుజ్రిన్ ఖాలూ, హద్దథనా ఇస్మాయీలు అనిల్ అలాయి అన్ అబిహి, అన్ అబి హురైరత అన్న రసూలల్లాహి ఖాల, **"అతద్రూన మా అల్ గీబతు ?" ఖాలూ, "అల్లాహు వ రసూలుహు ఆలము". ఖాల, "దిక్రుక అఖాక బిమా యక్రహు". ఖీల, "అఫరాయ్తు ఇన్ కాన ఫీ అఖి మా అఖూలు ?" ఖాల, "ఇన్ కాన ఫీహి మా తఖూలు, ఫఖదిగ్ తబ్తహు. వ ఇన్ లమ్ యకున్ ఫీహి, ఫఖద్ బహత్తహు".** రవాహ్ సహీ ముస్లిం .

అస్సనద్ (ఉల్లేఖకుల పరంపర) సహీ ముస్లిం హదీథ్ గ్రంధంకర్త ← యహ్యా ఇబ్ను అయ్యూబ ← షీబత వ ఇబ్ను హుజ్రిన్ ← ఇస్మాయీలు అనిల్ అలాయి ← అన్ అబిహి ← అబి హురైరత (రదియల్లాహుఅన్హు) ← ప్రవక్త సల్లల్లాహుఅలైహి వసల్లం హితోపదేశం.

అల్ మతన్ (బోధించిన అసలు విషయం) అల్లాహ్ యొక్క ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ ఉపదేశించినారు. **"మీకు తెలుసా అల్ గీబ అంటే ఏమిటి?" సహచరులు ఇలా జబాబు ఇచ్చినారు, "అల్లాహ్ మరియు ప్రవక్తకు అందరి కాంటే ఎక్కువగా తెలుసును". అప్పడు ప్రవక్త ఇలా తెలిపినారు,"మీరు మీ సహోదరుని గురించి అతనికి బాధ కలిగించే విధంగా చెప్పటం". (అదివిని) సహచరులు ఇలా ప్రశ్నించారు, "ఒకవేళ మేము ఎదైతే చెప్పినామో అది మా సహోదరునిలో ఉంటే?" అప్పడు ప్రవక్త ఇలా సమాధానమిచ్చినారు, "ఒక వేళ ఏదైతే చెప్పినారో అది అతనిలో ఉంటే, మీరు అతనిని కించ పరిచిన వారవుతారు. ఒక వేళ అది అతనిలో లేకుంటే, మీరు అతనిపై అపనింద మోపిన వారవుతారు"** సహీ ముస్లిం హదీథ్ గ్రంధం.

## ఉల్లేఖకుని పరిచయం:

అబు హురైరా రదియల్లాహు అన్హు పూర్తి పేరు అబ్దుర్రహ్మాన్ బిన్ సఖర్ అద్దౌసీ. ఆయన 7వ హిజ్రీ సంవత్సరంలో ఖైబర్ విజయం సందర్భంగా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సహచర్యంలోనికి చేరినారు. ఎక్కువ హదీథ్ లను జ్ఞాపకం ఉంచిన వారిలో సహచరులలో (సహాబాలలో) ఒకరు.

## హదీథ్ వివరణ

ముస్లిం సమాజానికి నష్టం కలిగించే దుష్టుల చెడుగుణాల గురించి సావధానపర్చే ఉద్దేశ్యంతో ఇతరులకు చెప్పడంలో ఎటువంటి తప్పూ లేదు. ఈ హదీథ్ లోని 'సోదరుడు' అనే పదం ముఖ్యంగా ఒక ముస్లిం తోటి ముస్లిం పై చాడీలు చెప్పకూడదని సూచిస్తుంది. ఎందుకంటే, తోటి ముస్లింలను సోదరులుగా స్వీకరించిన తర్వాత, వారిని క్షమించివేయవలెను, వారి తప్పులను గోప్యంగా ఉంచవలెను, మరియు వారిలోని చెడు గుణాలు త్వరగా దూరమవ్వాలని ఆశించాలే తప్ప వాటిని నలుగురిలో వ్యాపింపచేయకూడదు. వలెను. కాని ఎవరైనా తనలోని అవినీతిని, వ్యభిచర్యాన్ని, పోకిరితనాన్ని, సిగ్గుమాలినతనాన్ని, చెడుగుణాలను బహిరంగంగా చర్చించటం అసహ్యించుకోకుండా, ఇంకా సంతోషపడుతున్నట్లయితే, ఆ చెడుగుణాల గురించి చెప్పటం 'చాడీలు చెప్పటం' అనబడదు. చివరిగా చాడీలు చెప్పటం నిషేధించబడినదనే విషయం సర్వసాధారణమైన విషయం మరియు ఈ విషయమై ఇస్లాం లో ఏకాభిప్రాయం ఉన్నది.

## ఈ హదీథ్ యొక్క ప్రయోజనాలు (లాభాలు):

a. ముస్లింలు తమ మానమర్యాదలను కాపాడుకోవటం కోసమైనా ఇస్లాం ఆదేశాలను గౌరవించ వలెను.
b. చాడీలు చెప్పటం అంటే 'అయిష్టపడే విధంగా తోటి ముస్లిం సోదరుడి గురించి మాట్లాడటం' నిషేధించబడినది.
c. ముస్లింలలో పరస్పర ద్వేషం పెరగటానికి చాడీలు చెప్పకోవటం కూడా ఒక కారణం.
d. చెడు అలవాట్లు, గుణాలు ముస్లింలలో నిషేధించబడినాయి.
e. తోటి ముస్లిం సోదరుడిలోని చెడుగుణాలను, అవి వాస్తవంగా అతడిలో ఉన్నవైనా సరే, ఇతరులకు తెలుపటం అనేదే చాడీలు చెప్పటం అనబడుతుంది.
f. తోటి ముస్లిం సోదరుడు సంతోషపడే విధంగా అతడి గురించి మాట్లాడటం ఒక మంచి పద్ధతి.

**గమనిక:** ఈ హదీథ్ చాడీలు చెప్పటం మరియు నిందలు మోపటం ల మధ్య ఉన్న భేదాన్ని, వాటిలోని దుష్టత్వాన్ని స్పష్టంగా విశదీకరిస్తుంది. ఇవి రెండూ నాలుక ద్వారా జరిగే మహా పాపములు. ఇవి అత్యంత హానికరమైనవి. ఇటువంటి ఘోరమైన మహాపాపముల నుండి అల్లాహ్ మనల్ని కాపాడుగాక!

## ప్రశ్నలు

1. నాలుక ద్వారా జరిగే ఘోరమైన మహాపాపముల గురించి వ్రాయండి.
2. చాడీలు చెప్పటం మరియు నిందలు మోపటం ల మధ్య ఉన్న భేదాన్ని వ్రాయండి.
3. సమాజంలో ఐకమత్యాన్ని పెంచే కొన్ని మంచి గుణాల గురించి వ్రాయండి.
4. సమాజానికి నష్టం కలిగించే కొన్ని చెడు గుణాల గురించి వ్రాయండి.
5. ఈ హదీథ్ లోని బోధనలను మీ జీవిత అనుభవం ద్వారా వివరించండి.

## హదీథ్ : 09

# ఇరుగు పొరుగు (పొరుగింటి) వారి హక్కులు - حق الجار على الجار

حَدَّثَنَا أَبُو بَكْرِ بْنُ أَبِي شَيْبَةَ: حَدَّثَنَا أَبُو الأَحْوَصِ عَنْ أَبِي حَصِينٍ عَنْ أَبِي صَالِحٍ عَنْ أَبِي هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُولُ اللَّهِ: " مَنْ كَانَ يُؤْمِنُ بِاللَّهِ وَالْيَوْمِ الآخِرِ فَلاَ يُؤْذِ جَارَهُ. وَمَنْ كَانَ يُؤْمِنُ بِاللَّهِ وَالْيَوْمِ الآخِرِ فَلْيُكْرِمْ ضَيْفَهُ. وَمَنْ كَانَ يُؤْمِنُ بِاللَّهِ وَالْيَوْمِ الآخِرِ فَلْيَقُلْ خَيْرًا أَوْ لِيَسْكُتْ " رواه صحيح مسلم

హద్దథనా అబుబక్రిబ్ను అబి షైబత, హద్దథనా అబు అల్‌అహ్వాశ అన్ అబిహాశీనిన్ అన్ అబిశాలిహిన్ అన్ అబిహురైరత ఖాల, ఖాల రసూలిల్లాహి **"మన్ కాన యుఁమిను బిల్లాహి వల్ యౌమిల్ ఆఖిరి ఫలా యూది జారహు, వమన్ కాన యుఁమిను బిల్లాహి వల్ యౌమిల్ ఆఖిరి ఫల్ యుక్రిమ్ దైఫహు, వమన్ కాన యుఁమిను బిల్లాహి వల్ యౌమిల్ ఆఖిరి ఫల్ యఖుల్ ఖైరన్ అవ్ లియస్కుత్ "** రవాహ్ సహీ ముస్లిం.

అస్సనద్ (ఉల్లేఖకుల పరంపర) సహీ ముస్లిం హదీథ్ గ్రంధంకర్త ← అబుబక్రిబ్ను అబిషైబత ← అబు అల్‌అహ్వాశ ← అబిహాశీనిన్ ← అబిశాలిహిన్ ← అబిహురైరత (రదియల్లాహుఅన్హు) ← ప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లం హితోపదేశం.

అల్ మతన్ (బోధించిన అసలు విషయం) అల్లాహ్ యొక్క ప్రవక్త సల్లల్లాహుఅలైహి వసల్లం ఇలా ఉపదేశించినారు. **"ఎవరైతే అల్లాహ్ పై మరియు ప్రళయదినం పై విశ్వాసము ఉంచుతారో వారు తమ యొక్క పొరుగు వారికి కష్టము కలిగించ కూడదు. మరియు ఎవరైతే అల్లాహ్ పై మరియు ప్రళయదినం పై విశ్వాసము ఉంచుతారో వారు తమ ఇంటికి వచ్చిన అతిథులకు మంచి ఆతిధ్యముతో గౌరవిచవలెను. ఎవరైతే అల్లాహ్ మీద మరియు ప్రళయదినం పై విశ్వాసము ఉంచుతారో వారు వీలైతే మంచి మాటలు చెప్పవలెను లేకుంటే మౌనము వహించవలెను".** సహీ ముస్లిం హదీథ్ గ్రంధం.

## హదీథ్ వివరణ

ఇరుగు పొరుగు వారి హక్కులను కాపాడటం కూడా దైవ విశ్వాసం లోని ఒక ముఖ్యమైన భాగమని మరియు వారికి హాని కలిగించటం కూడా ఒక ఘోరమైన మహాపాపమని ఈ హదీథ్ ప్రకటిస్తున్నది. ఇతర పొరుగింటి వారి కంటే సత్యసంధులైన, ధర్మాత్ములైన పొరుగింటి వారి గురించి ప్రత్యేక శ్రద్ధ చూపవలెను. ఇంకా ముస్లిం పొరుగింటి వారినందరికీ మంచి చేయవలెను, దయతో మంచి సలహాలివ్వవలెను, వారు సరైన మార్గాన్ని అనుసరించేటట్లుగా ప్రార్థించ వలెను, మరియు వారికి హాని కలిగించకూడదు.

**ఉల్లేఖకుని పరిచయం:** అబు హురైరా రదియల్లాహు అన్హు పూర్తి పేరు అబ్దుర్రహ్మాన్ బిన్ సఖర్ అద్దౌసీ. ఆయన 7వ హిజ్రీలో ఖైబర్ విజయం సందర్భంగా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సహచర్యంలోనికి చేరినారు. ఎక్కువ హదీథ్ లను జ్ఞాపకం చేసినవారిలో సహచరులలో (సహాబాలలో) ఒకరు.

## ఈ హదీథ్ యొక్క ప్రయోజనాలు (లాభాలు):

1- పరస్పరం ప్రేమ మరియు సహాయసహకారాలు పెంపొందుకునే దిశగా ప్రజలను ఇస్లాం ప్రోత్సహిస్తుంది.

2- ఇరుగు పొరుగు వారి మధ్య సహాయసహకారాలు వారి మధ్య బంధుత్వాన్ని పటిష్టపరుస్తాయి.

3- పొరుగింటి పిల్లలను మాటలతో లేదా చేతలతో (పనులతో) నొప్పించకుండా ఉండటం ద్వారా వారిపై దయ చూపినట్లవుతుంది.

4- ఇంటి కప్పు పై నుండి లేదా తలుపు రంధ్రాల నుండి పొరుగింటిలోనికి తొంగిచూడటం నిషేధించబడినది.

5- పొరుగువారికి ఎలాంటి అపకారం, కీడు, హాని కలిగించటం నిషేధించబడినది.

6- అతిథులను మర్యాదపూర్వకంగా సత్కరించడం ప్రతి ఒక్కరి బాధ్యత.

7- అనవసరపు సంభాషణలు సంపూర్ణమైన దైవవిశ్వాసం (ఈమాన్) నుండి దూరం చేస్తాయి.

## ప్రశ్నలు

1. తప్పక చేయమని దైవప్రవక్త ఆదేశించిన మూడుపనులు వ్రాయండి.

2. పొరుగువారి హక్కులు ఏవి?

3. పొరుగువారి పిల్లలతో ఎలా మెలగాలి?

4. దేని వలన దైవ విశ్వాసానికి (ఈమాన్) దూరమవుతారు.

5. పొరుగువారితో ఎలా ప్రవర్తించ వలెను?

# హదీథ్: 10

## అనవసరపు విషయాల జోలికి పోకూడదు - ترك المسلم ما لا يعنيه

حَدَّثَنَا أحمَدُ بْنُ نَصْرٍ النَّيْسَابُورِيُّ وَغَيرُ وَاحِدٍ قالوا حَدَّثَنَا أَبو مُسْهِرٍ عَنْ إسماعِيلَ بن عَبْدِ اللهِ بْنِ سَمَاعَة ، عَنْ الأوْزَاعيِّ ، عَنْ قُرَّةَ ، عَنْ الزُّهْرِيِّ عَنْ أَبي سَلَمَة عَنْ أبي هُرَيْرَةَ قال. قَالَ رَسُولُ اللَّه "مِنْ حُسْنِ إسْلاَمِ المَرْءِ تَرْكُهُ مَا لاَ يَعْنِيهِ " رواه الترمذي .

హద్దథనా అహ్మదుబ్ను నశ్రిన్ అన్నైసాబూరియ్యు వ గైరు వాహిదిన్ ఖాలూ, హద్దథనా అబుముస్హిరిన్ అన్ ఇస్మాయీలబ్ని అబ్దిల్లాహిబ్ని సమాఅత, అన్ అల్ అవ్జాయియ్యి, అన్ ఖుర్రత , అన్ అజ్జుహ్రియ్యి , అన్ అబి సలమత అన్ అబి హురైరత ఖాల, ఖాల రసూలుల్లాహి **"మిన్ హుస్ని ఇస్లామి అల్ మర్ఇ తర్కుహు మా లా యనీహి"** రవాహ్ అత్తిర్మిది .

అస్సనద్ (ఉల్లేఖకుల పరంపర) అత్తిర్మిది హదీథ్ గ్రంధకర్త ← అహ్మదుబ్ను నశ్రిన్ అన్నైసాబూరియ్యు & గైరువాహిదిన్ ← అబుముస్హిరిన్ ← ఇస్మాయీలబ్ని అబ్దిల్లాహిబ్ని సమాఅత ← అల్ అవ్జాయ్యి ← అన్ ఖుర్రత ← అన్ అజ్జుహ్రియ్యి ← అబి సలమత ← అబి హురైరత (రదియల్లాహుఅన్హు) ← ప్రవక్త సల్లల్లాహుఅలైహి వసల్లం హితోపదేశం.

అల్ మతన్ (బోధించిన అసలు విషయం) అల్లాహ్ యొక్క ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించినారు **"ఇస్లాం లోని ఉన్నతమైన లక్షణాలలో ఒక లక్షణం ఏమిటంటే, మానవుడు అనవసరమైన విషయాలలో జోక్యం చేసుకోకుండా ఉండటం"** అత్తిర్మిది హదీథ్ గ్రంధం.

అబుహురైరా రదియల్లాహు అన్హు ఉల్లేఖించిన హదీథ్ ప్రకారం ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లమ్) ఒకసారి ఇలా బోధించారు - "మిన్ హుస్నిల్ ఇస్లాం, అల్ మరఅ తరకహ్ మా లా యఅనీహి" అంటే "అనవసర విషయాల జోలికి పోకుండా ఉండటం కూడా 'మంచి ముస్లిం' కావటానికి ఒక నిదర్శనం" అత్ తిర్మిధి హదీథ్ గ్రంధం

## హదీథ్ వివరణ

సందేశం మరియు ఆచరణ పరంగా ఇది ఒక ముఖ్యమైన హదీథ్. తనకు సంబంధించిన విషయాల గురించి తప్ప, ఒక ముస్లిం ప్రతిదాని గురించి మాట్లాడకూడదు. ఇతరుల వ్యక్తిగత విషయాలలో తలదూర్చకూడదని, వాటి జోలికి పోకూడదని కూడా ఈ హదీథ్ బోధిస్తున్నది. కేవలం ధనం సంపాదించటానికి మరియు ఉన్నత స్థానాలకు చేరటానికి మాత్రమే మన జీవితం వెచ్చించకూడదు. ముస్లింలు పొగడ్తలను ఆశ్రయించకూడదు, ధర్మపరం గాను మరియు ప్రాపంచిక జీవితంలోను ఇది ఎంత మాత్రమూ ప్రయోజనకరం కాదు.

**ఉల్లేఖకుని పరిచయం:** అబు హురైరా రదియల్లాహు అన్హు పూర్తి పేరు అబ్దుర్రహ్మాన్ బిన్ సఖర్ అద్దౌసీ. ఆయన 7వ హిజ్రీ సంవత్సరంలో ఖైబర్ విజయం సందర్భంగా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సహచర్యంలోనికి చేరినారు. ఎక్కువ హదీథ్ లను జ్ఞాపకం ఉంచిన వారిలో సహచరులలో (సహాబాలలో) ఒకరు.

## ఈ హదీథ్ యొక్క ప్రయోజనాలు (లాభాలు):

1) తమకు సంబంధించని అనవసర విషయాలను వదిలి వేయమని ఇస్లాం ప్రోత్సహిస్తున్నది.

2) ముస్లింలు తమకు సంబంధించని విషయాలను - అవి మాటలు అయినా లేక చేతలు (పనులు) అయినా సరే వదిలివేయటం ఇస్లాం లోని అత్యుత్తమ నడవడికలో ఒక ముఖ్యమైన భాగం.

3) అడగకపోయినా, స్వయంగా కల్పించుకుని సమాధానం చెప్పేటందుకు మీరు ప్రయత్నించవద్దు.

**4**) మంచి వైపుకు దారి చూపటం పై ముస్లింలు ధ్యానం ఉంచవలెను.

## ప్రశ్నలు

1. 'తమకు సంబంధించని అనవసర విషయాలు' అంటే ఏమిటో వివరంగా వ్రాయండి.
2. ఈ హదీథ్ ను ఆచరించటం వలన కలిగే లాభాలను వివరించండి.
3. ఈ హదీథ్ ద్వారా సమాజానికి కలిగే ఉపయోగం గురించి తెలుపండి.

# హదీథ్: 11

## ఇస్లాంలో పరిశుభ్రత - النظافة من الإسلام

حَدَّثَنَا مُحَمَّدُ بْنُ الْمُثَنَّى وَ مُحَمَّدُ بْنُ بَشَّارٍ وَ إِبْرَاهِيمُ بْنُ دِينَارٍ جَمِيعاً عَنْ يَحْيَىٰ بْنِ حَمَّادٍ . قَالَ ابْنُ الْمُثَنَّى : حَدَّثَنِي يَحْيَىٰ بْنُ حَمَّادٍ . أَخْبَرَنَا شُعْبَةُ عَنْ أَبَانُ بْنِ تَغْلِبَ عَنْ فُضَيْلٍ الْفُقَيْمِيِّ عَنْ إِبْرَاهِيمَ النَّخَعِيِّ عَنْ عَلْقَمَةَ عَنْ عَبْدِ اللهِ بْنِ مَسْعُودٍ ، عَنِ النَّبِيِّ قَالَ: " لاَ يَدْخُلُ الْجَنَّةَ مَنْ كَانَ فِي قَلْبِهِ مِثْقَالُ ذَرَّةٍ مِنْ كِبْرٍ. قَالَ رَجُلٌ: إِنَّ الرَّجُلَ يُحِبُّ أَنْ يَكُونَ ثَوْبُهُ حَسَناً، وَنَعْلُهُ حَسَنَةً. قَالَ: إِنَّ اللَّهَ جَمِيلٌ يُحِبُّ الْجَمَالَ.اَلْكِبْرُ: بَطَرُ الْحَقِّ وَغَمْطُ النَّاسِ"رواة صحيح مسلم

హద్దథనా ముహమ్మదుబ్ను అల్ ముథన్నా వ ముహమ్మదుబ్ను బష్షారిన్ వ ఇబ్రాహీముబ్ను దీనారిన్ జమీఅన్ అన్ యహ్యాబ్ని హమ్మాదిన్, ఖాల ఇబ్ను అల్ ముథన్నా, హద్దథనీ యహ్యాబ్ను హమ్మాదిన్, అఖ్బరనా షొబతు అన్ అబానుబ్ని తగ్లిబ అన్ ఫుదైలిన్ అల్ ఫుఖైమియ్యి అన్ ఇబ్రాహీమ అన్నఖఇయ్యి అన్ అల్ఖమత అన్ అబ్దిల్లాహిబ్ని మస్ఉదిన్, అనిన్నబియ్యి ఖాల **"లా యద్ఖులు అల్ జన్నత మన్ కాన ఫీ ఖల్బిహి మిథ్ఖాలు దర్రతిన్ మిన్ కిబ్రిన్" ఖాల రజులున్ "ఇన్న అర్రజుల యుహిబ్బు అయ్యకూన థౌబుహు హసనన్, వ నఅలుహు హసనతన్" ఖాల "ఇన్నల్లాహ జమీలున్ యుహిబ్బుల్ జమాల, అల్ కిబ్రు, బతరుల్ హఖ్ఖి వ గమ్మున్నాసి "** రవాహ్ సహీ ముస్లిం.

అస్సనద్ (ఉల్లేఖకుల పరంపర) సహీ ముస్లిం హదీథ్ గ్రంథకర్త ← ముహమ్మదుబ్ను అల్ ముథన్నా, ముహమ్మదుబ్ను బష్షారిన్ , ఇబ్రాహీముబ్ను దీనారిన్ (వీరందరు) ← యహ్యాబ్ని హమ్మాదిన్ ← ఇబ్ను అల్ ముథన్నా ← యహ్యాబ్ను హమ్మాదిన్ ← షొబతు ← అబానుబ్ని తగ్లిబ ← ఫుదైలిన్ ఫుఖైమియ్యి ← ఇబ్రాహీమ

అన్నఖయియ్యి ← అలఖమత ← అబ్దిల్లాహిబ్ని మస్ఊదిన్ (రదియల్లాహుఅన్హు) ప్రవక్త సల్లల్లాహుఅలైహి వసల్లం హితోపదేశం.

అల్ మతన్ (బోధించిన అసలు విషయం) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించినారు **"ఎవరి హృదయములో నైతే అణువంత అహంభావం (గర్వం) ఉంటుందో అతడు స్వర్గంలో ప్రవేశించలేడు. అప్పుడు ఒక వ్యక్తి ఇలా ప్రశ్నించాడు", (అప్పుడు అక్కడ ఉన్న) ఒక వ్యక్తి ఇలా ప్రశ్నించాడు " మరి మానవుడు నిశ్చయంగా మంచి దుస్తులు ధరించాలని, మరియు మంచి పాదరక్షలు (చెప్పులు,బూట్లు) తొడగాలని ఇష్టపడతాడు కదా!" ప్రవక్త ఇలా స్పష్టం చేశారు, ఖచ్చితంగా అల్లాహ్ సౌందర్యవంతుడు మరియు సౌందర్యాన్ని ఇష్టపడతాడు. అహంభావం (గర్వం) అంటే ఏమిటంటే వాస్తవాన్ని తిరస్కరించడము మరియు ప్రజలను నీచంగా (హీనంగా) భావించడము".** సహీ ముస్లిం హదీథ్ గ్రంధం.

## హదీథ్ వివరణ

ఈ హదీథ్ పరిశుభ్రతను ప్రోత్సహిస్తుంది మరియు దురహంకారాన్ని, గర్వాన్ని నిరోధిస్తున్నది. హృదయంలో అణువంత అహంకారం (గర్వం) ఉన్నా సరే అతడు స్వర్గం లోనికి ప్రవేశించలేడు. ఒకవేళ అదే అహంకారం అతడిని అల్లాహ్ యొక్క ఉనికిని మరియు అల్లాహ్ యొక్క దివ్యవాణిని తిరస్కరించేటట్లు చేస్తే, అతడు తప్పక నరకాగ్నిలోనికి విసిరి వేయబడతాడు. దివ్యసందేశం గురించి అయిష్టం చూపటం, ఇంకా ఐశ్వర్యం, భౌతిక సౌందర్యం, సామాజిక మరియు ప్రాపంచిక ఔన్నత్యం మరియు పేరుప్రఖ్యాతులున్న వంశమని గర్వపడటం మొదలైనవి అతడిలో గర్వాన్ని, దురహంకారాన్ని పెంచి, ఇతరులను తక్కువగా, నీచంగా చూడటం వైపుకు మళ్ళిస్తుంది. తర్వాత తర్వాత వీటి వలన దివ్యసందేశాన్ని కూడా తిరస్కరించటం మొదలు పెడతాడు. మొదట అతడు నరకశిక్ష అనుభవిస్తాడు, అతడు ముస్లిం అవటం వలన ఆ తర్వాత స్వర్గంలోనికి చేర్చబడతాడు. ఏదేమైనా గాని చక్కని మంచి దుస్తులు అహంకారానికి, గర్వానికి చిహ్నం కాజాలదు. ఇంకా ఇస్లాం పరిశుభ్రంగా, హుందాగా ఉండటాన్ని ప్రోత్సహిస్తుంది.

**ఈ హదీథ్ ఉల్లేఖకుని పరిచయం**: అబు అబ్దుర్రహ్మాన్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ రదియల్లాహు అన్హు, ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క దైవసందేశాన్ని ప్రారంభంలోనే స్వీకరించిన ప్రముఖులలో ఒకరు. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం నుండి ఖుర్ఆన్ లోని 70 అధ్యాయములు (సూరహ్ లు) కంఠస్థం చేసినారు. 32వ హిజ్రీ సంవత్సరంలో దాదాపు 70 సంవత్సరాల వయస్సులో మదీనా పట్టణంలో చనిపోయారు.

## ఈ హదీథ్ యొక్క ప్రయోజనాలు (లాభాలు):

1- అహంకారం మరియు ప్రజలను నిర్లక్ష్యం చెయ్యటం నిషేధించబడినది.

2- పరిశుభ్రత అంటే ప్రతి దానికీ సంబంధించనది - ధరించే దుస్తులు, వాడే ఇతర వస్తువులతో సహా.

3- ఇంటిని, పాఠశాలను, వీధులను పరిశుభ్రంగా ఉంచటం పై జాగ్రత్త వహించవలెను.

4- వారానికి కనీసం ఒక్కసారైనా స్నానం చేయటం మెచ్చుకో దగిన విషయం.

## ప్రశ్నలు

1. ఈ హదీథ్ నుండి మీరు నేర్చుకున్న విషయాలు క్లుప్తంగా వ్రాయండి.
2. ఈ హదీథ్ ఉల్లేఖకుడి గురించి వ్రాయండి.
3. అహంకారం వలన కలిగే నష్టాల గురించి వ్రాయండి.

## హదీథ్: 12

## కపటుడి చిహ్నాలు -علامـــــة المنـــافـق

حَدَّثَنَا سُلَيْمَانُ أبو الرَّبيعَ قال: حَدَّثَنَا إِسْمَاعِيلُ بْنُ جَعْفَرٍ قَالَ:حَدَّثَنَا نَافِعُ بْنُ مَالِكِ بْنُ أَبِي عَامِرٍ أبو سُهَيْلٍ عَنْ أَبِيهِ عَنْ أَبِي هُرَيْرَةَ
" عَنِ النَّبِيِّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ:آيَةُ الْمُنَافِقِ ثَلاثٌ إِذَا حَدَّثَ كَذَبَ، وَإِذَا وَعَدَ أَخْلَفَ، وَإِذَا أُؤْتُمِنَ خَانَ " رواه صحيح البخاري

హద్దథనా సులైమాను అబు అర్రబీఅ ఖాల హద్దథనా ఇస్మాయీలుబ్ను జాఫరిన్ ఖాల హద్దథనా నాఫిఉబ్ను మాలికిబ్ను అబి ఆమిరిన్ అబు సుహైలిన్ అన్ అబీహి అన్ అబీహురైరత అనిన్నబియ్యి సల్లల్లాహు అలైహి వ సల్లమ ఖాల **"ఆయతుల్ మునాఫిఖి థలాథున్, ఇదా హద్దథ కదబ, వ ఇదా వఆద అఖ్లఫ, వ ఇదా ఉఃతుమిన ఖాన"** రవాహ్ సహీ బుఖారి..

అస్సనద్ (ఉల్లేఖకుల పరంపర) సహీ బుఖారి హదీథ్ గ్రంథంకర్త ← సులైమాను అబు అర్రబీఅ ← ఇస్మాయీలుబ్ను జాఫరిన్ ← నాఫిఉబ్ను మాలికిబ్ను అబి ఆమిరిన్ అబు సుహైలిన్ అబీహి (మాలికిబ్ను అబి ఆమిరిన్ అబు సుహైలిన్) ← అబీహురైరత (రదియల్లాహుఅన్హు) ప్రవక్త సల్లల్లాహుఅలైహి వసల్లం హితోపదేశం.

అల్ మతన్ (బోధించిన అసలు విషయం) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించినారు **"కపటుడి చిహ్నాలు మూడు", 1) ఎప్పుడు మాట్లాడినా - అబద్ధం పలుకుతాడు. 2) మరియు ఎప్పుడు వాగ్దానం చేసినా - దానిని పూర్తి చేయడు. 3) మరియు ఏ వస్తువునైతే అతని దగ్గర నమ్మకంగా ఉంచుతారో - దానిని అతడు నిజాయితీగా తిరిగి ఇవ్వడు.** సహీ బుఖారి హదీథ్ గ్రంథం.

## హదీథ్ వివరణ

కపటత్వానికి చేర్చే వివిధ విషయాల గురించి ఇస్లాం ధర్మం తీవ్రంగా హెచ్చరిస్తున్నది. చూడటానికి చిన్న చిన్నవిగా కనబడినా అవి కపటత్వం దగ్గరికి చేర్చుతాయి. ఇక్కడ థఅలబ బిన్ హాతిబ్ అల్ అన్సారీ యొక్క వృత్తాంతాన్ని ఒక మంచి ఉదాహరణగా వివరించటం జరిగినది. దివ్యఖుర్ఆన్ లోని సూరతు అత్తౌబా అధ్యాయంలో 77వ వచనంలో అల్లాహ్ ఇలా ప్రకటిస్తున్నాడు -

فَأَعْقَبَهُمْ نِفَاقًا فِي قُلُوبِهِمْ إِلَى يَوْمِ يَلْقَوْنَهُ بِمَا أَخْلَفُوا اللَّهَ مَا وَعَدُوهُ وَبِمَا كَانُوا يَكْذِبُونَ(٧٧)

అనువాదం - "వారు అల్లాహ్ యెడల చేసిన ఈ ప్రమాణభంగం కారణంగా, వారు చెబుతూ వచ్చిన అబద్ధాల కారణంగా, అల్లాహ్ వారి హృదయాలలో కాపట్యాన్ని నాటాడు. అది ఆయన సమక్షంలో హాజరయ్యే వరకు వారిని వెంటాడటం మానదు."

**ఉల్లేఖకుని పరిచయం:** అబు హురైరా రదియల్లాహు అన్హు పూర్తి పేరు అబ్దుర్రహ్మాన్ బిన్ సఖర్ అద్దౌసీ. ఆయన 7వ హిజ్రీ సంవత్సరంలో ఖైబర్ విజయం సందర్భంగా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సహచర్యంలోనికి చేరినారు. ఎక్కువ హదీథ్ లను జ్ఞాపకం ఉంచిన వారిలో సహచరులలో (సహాబాలలో) ఒకరు.

### ఈ హదీథ్ యొక్క ప్రయోజనాలు (లాభాలు):

1) అబద్ధం చెప్పటం, ఇచ్చిన మాటను నిలబెట్టుకోక పోవటం, నిజాయితీని పాటించక పోవటం వంటి చెడు అలవాట్లతో, చెడు లక్షణాలతో ఎల్లప్పుడూ యుద్ధం చేస్తుండమని ఇస్లాం ధర్మం నిర్దేశిస్తున్నది.
2) కపటత్వం నుండి మనం కాపాడుకోవటానికి ప్రయత్నించ వలెను. ఎందుకంటే అల్లాహ్ దగ్గర ఇది షిర్క్ అంటే ఏకదైవత్వ భాగస్వామ్యం లేదా బహుదైవారాధన కంటే ఘోరమైన పాపం.
3) కపటత్వపు చిహ్నాల నుండి దేనినైనా సరే ఎట్టి పరిస్థితిలోను అలవర్చుకోకూడదు.
4) ఎవరైతే కపటత్వపు లక్షణాలను అలవర్చుకున్నారో వారు, అల్లాహ్ దృష్టిలో మరియు ఇతరుల దృష్టిలో చాలా హీనంగా దిగజారిపోతారు.
5) మాట్లాడేటప్పుడు సత్యం పలకటం, ఇచ్చిన మాటను తప్పక పోవటం, నిజాయితీ తన దగ్గర ఉంచిన వస్తువులను వాటి యజమానికి సరిగ్గా తిరిగి ఇవ్వటం వంటి మంచి అలవాట్లు దైవవిశ్వాసుల చిహ్నాలలో కనబడతాయి.

## హదీథ్: 13

## దైవవిశ్వాసపు తియ్యటి మాధుర్యం -حلاوة الإيمان

حَدَّثَنا مُحَمَّدُ بْنُ الْمُثَنَّى قالَ: حَدَّثَنا عَبْدُ الْوَهَّابِ الثَّقَفِيُّ قالَ: حَدَّثَنا أَيُّوبُ عَنْ أَبِي قِلابَةَ عَنْ أَنَسٍ عَنِ النَّبِيِّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ قالَ:" ثَلاثٌ مَنْ كُنَّ فِيهِ وَجَدَ حَلاوَةَ الإِيمَانِ أَنْ يَكونَ اللَّهُ وَرَسُولُهُ أَحَبَّ إِلَيْهِ مِمَّا سِواهُمَا، وَأَنْ يُحِبَّ المَرْءَ لا يُحِبُّهُ إِلاَّ لِلَّهِ ، وَأَنْ يَكْرَهَ أَنْ يَعُودَ فِي الْكُفْرِ كَمَا يَكْرَهُ أَنْ يُقْذَفَ فِي النَّارِ " رواة صحيح البخاري

హద్దథనా ముహమ్మదుబ్ను అల్ ముథన్నా ఖాల, హద్దథనా అబ్దుల్ వహ్హాబి అథ్థఖఫియ్యు ఖాల హద్దథనా అయ్యూబు అన్ అబి ఖిలాబత అన్ అన్సిన్ అనిన్నబియ్యి సల్లల్లాహు అలైహి వ సల్లమ ఖాల **"థలాథున్ మన్ కున్న ఫీహి వజద హలావత అల్ఈమాని - అన్ యకూనల్లాహు వ రసూలుహు అహబ్బ ఇలైహి మిమ్మా సివాహుమా, వ అన్ యుహిబ్బ అల్మర్అ లా యుబ్బుహు ఇల్లల్లాహి, వ అన్ యక్రహ అన్ యఊద ఫిల్కుఫ్రి కమా యక్రహు అన్ యుఖ్ధఫ ఫిన్నారి"** రవాహ్ సహీ బుఖారి.

అస్సనద్ (ఉల్లేఖకుల పరంపర) సహీ బుఖారి హదీథ్ గ్రంథంకర్త ← ముహమ్మదుబ్ను అల్ ముథన్నా ← అబ్దుల్ వహ్హాబి అథ్థఖఫియ్యు ← హద్దథనా అయ్యూబు ← అబి ఖిలాబత ← అన్సిన్ (రదియల్లాహుఅన్హు) ప్రవక్త సల్లల్లాహుఅలైహి వసల్లం హితోపదేశం.

అల్ మతన్ (బోధించిన అసలు విషయం) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించినారు **"మూడు (గుణములు) ఎవరి దగ్గరైతే ఉంటాయో వారు విశ్వాసం యొక్క తియ్యటి మాధుర్యాన్ని రుచి చూస్తారు - 1)వారు కేవలం అల్లాహ్ ను మరియు దైవప్రవక్తను మాత్రమే అన్నింటి కంటే ఎక్కువగా ఇష్టపడతారు. 2)మరియు ఎదుటి మనిషిని కేవలం అల్లాహ్ యొక్క ప్రసన్నత కొరకే ప్రేమిస్తారు. 3)మరియు నరకాగ్ని భయంతో తిరిగి మళ్ళీ అవిశ్వాసిగా మారటాన్ని ఇష్టపడరు".** సహీ బుఖారి హదీథ్ గ్రంథం

## హదీథ్ వివరణ

విశ్వాసి యొక్క దైవవిశ్వాసపు కోరికను ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లమ్) తీపిదనపు మాధుర్యం కోసం తపించే ఆకాంక్షతో పోల్చినారు. ఒక వ్యాధిగ్రస్థుడి మరియు ఒక ఆరోగ్యవంతుడి మధ్య ఉండే తేడాని ఈ హదీథ్ జ్ఞాపకానికి తీసుకు వస్తున్నది. వ్యాధిగ్రస్థుడికి తేనె కూడా చేదుగా అనిపిస్తుంది, కాని అదే తేనెలోని తియ్యదనాన్ని ఆరోగ్యవంతుడు మాధుర్యంతో రుచిచూస్తాడు. ఎప్పుడైతే ఆరోగ్యం క్షీణిస్తుంటుందో, రుచి చూసే శక్తి కూడా క్షీణిస్తుంది. ఇక్కడ ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లమ్) మాధుర్యం (తియ్యదనం) అనే పదాన్ని వినియోగించారు ఎందుకంటే దైవవిశ్వాసాన్ని ఒక చెట్టుతో అల్లాహ్ పోల్చినాడు. దివ్యఖుర్ఆన్ లోని సూరహ్ ఇబ్రహీం 14:24 లో అల్లాహ్ ఇలా ప్రకటిస్తున్నాడు:"అల్లాహ్ ఉపమానాలను ఎలా ముందు ఉంచుతున్నాడో మీరు

**చూడటం లేదా? - ఒక మంచి మాట ఒక మంచి చెట్టు వంటిది, దేని వ్రేళ్ళు అయితే బాగా పాతుకుపోయి ఉంటాయో మరియు దేని కొమ్మలు అయితే ఆకాశానికి చేరి పోతాయో"**

ఇక్కడ మంచి పదం అంటే చిత్తశుద్ధితో కూడిన హృదయపూర్వకమైన దైవవిశ్వాసం. అదే ఏకదైవత్వపు (తౌహీద్) ప్రకటన. ఇక్కడ చెట్టు అనే పదం దైవవిశ్వాసానికి మూలబిందువు వంటిది, దాని కొమ్మలు అల్లాహ్ యొక్క ఆదేశాలను పాటించటం మరియు ఏవైతే అల్లాహ్ నిషేధించాడో వాటి నుండి దూరంగా ఉండటం వంటిది, మరియు దాని ఆకులు దైవవిశ్వాసి జాగ్రత్త వహించే ప్రతి మంచి విషయం వంటిది, మరియు దాని ప్రతిఫలమే అల్లాహ్ కు విధేయత చూపటం. ఇంకా దాని పర్యవసానంలోని మాధుర్యమే దాని ఫలాలు మరియు ఆ ఫలాలలోని తియ్యదనం.

**ఉల్లేఖకుని పరిచయం:** ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం యొక్క సేవకుడిగా అనస్ బిన్ మాలిక్ రదియల్లాహు అన్హు తన సేవలందించారు. అనేక హదీథ్ లను ఉల్లేఖించారు. 92వ హిజ్రీ సంవత్సరంలో చనిపోయారు.

## ఈ హదీథ్ యొక్క ప్రయోజనాలు (లాభాలు):

1- సృష్టిలోని అన్నింటి కంటే అల్లాహ్ ను మరియు అల్లాహ్ యొక్క అంతిమ ప్రవక్త ను ప్రేమించటం యొక్క ఆవశ్యకతను ఈ హదీథ్ తెలుపుతుంది.

2- అల్లాహ్ కు మరియు అల్లాహ్ యొక్క అంతిమ ప్రవక్తకు అవిధేయత చూపుతూ, ప్రజలకు విధేయులుగా ఉండటం తగదు.

3- దైవవిశ్వాసం పరిపూర్తి కావటానికి ఒక మార్గం - ప్రతి ముస్లిం తన తోటి ముస్లిం సోదరుడిని కేవలం అల్లాహ్ కోసం తప్పక ప్రేమించ వలెను.

4- ప్రతి ముస్లిం అవిశ్వాసాన్ని నరకంలో పడవేయటాన్ని అసహ్యించుకున్నట్లుగా అసహ్యించుకో వలెను.

5- ఎవరి దగ్గర అయితే పై మూడు మంచి లక్షణాలు ఉన్నాయో వారు శాంతియుతంగా మరియు సురక్షితంగా ఉన్నట్లుగా అనుభూతి పొందుతారు.

## ప్రశ్నలు

1. దైవవిశ్వాసపు తీపిదనం ఎవరిలో ఉంటుంది?

2. ప్రతి ముస్లిం అవిశ్వాసాన్ని ఏ విధంగా అసహ్యించుకోవలెను?
3. ఈ హదీథ్ యొక్క ఉల్లేఖకుని గురించి క్లుప్తంగా వ్రాయండి?
4. ప్రతి ముస్లిం తోటి ముస్లిం సోదరుడిని ఎవరి కోసం ప్రేమించాలి?
5. శాంతియుతంగా మరియు సురక్షితంగా ఉండటానికి ఏ ఏ లక్షణాలు ఉండవలెను?

## హదీథ్ పరిచయం - 2వ భాగం

హదీథ్ రికార్డు (నమోదు) చేయటం యొక్క చరిత్ర:

### అ) ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లమ్) కాలంలో హదీథ్ లను రికార్డు (నమోదు) చేయటం

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లమ్) యొక్క కాలంలోనే హదీథ్ లను రికార్డుచేయటం మొదలైనది.

1. అబుహురైరా రదియల్లాహు అన్హు ఇలా తెలిపారు "ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సహచరులలో అబ్దుల్లాహ్ ఇబ్నె అమర్ రదియల్లాహు అన్హుమా తప్ప, నా కంటే ఎక్కువగా హదీథ్ లను ఉల్లేఖించిన వారెవరూ లేరు. ఆయన వ్రాసేవారు మరియు నేను వ్రాసేవాడిని కాదు." బుఖారి హదీస్

2. అబ్దుల్లాహ్ ఇబ్నె అమర్ రదియల్లాహు అన్హుమా ఇలా తెలిపారు - ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం నుండి నాకు తెలిసిన ప్రతి విషయం కంఠస్థం చేయటం కొరకు నేను వ్రాస్తూ ఉండేవాడిని.కాని (మక్కాలోని ఒక తెగవారైన) ఖురైషులు (వ్రాయకుండా) నన్ను ఆపి ఇలా చెప్పారు "నీవు ప్రతి

విషయం వ్రాస్తున్నావు, ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం కూడా మానవుడే, ఆయన కోపగించుకుంటారు మరియు ఉల్లాసంగా కూడా మాట్లాడతారు."అప్పుడు నేను వ్రాయటం ఆపి, ఈ విషయాన్ని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లంకు తెలియజేసాను, ఆయన తన చేతితో తన నోటిపైపు చూపిస్తూ ఇలా సెలవిచ్చారు "వ్రాయి! నా ఆత్మ ఎవరి అధీనంలో ఉన్నదో, అతడి సాక్షిగా ప్రమాణం చేసి చెబుతున్నాను, దీని(తన నోటి) నుండి నిజం(సత్యసందేశం) తప్ప ఇంకేమీ బయటికి రాదు."
అబు దావుద్ & అహ్మద్.

3. అబు సయిద్ అల్ ఖుద్రి రదియల్లాహు అన్ హు ఇలా ఉల్లాఖిచారు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం ఇలా సెలవిచ్చారు "నేను చెప్పేది ఏదీ వ్రాయవద్దు ఒక్క ఖుర్ఆన్ తప్ప, ఖుర్ఆన్ మినహా ఎవరైనా ఏదైనా వ్రాసినట్లైతే దానిని తుడిచి వేయవలెను."
ముస్లిం & అహ్మద్.
మొదటి రెండు హదీథ్ (వ్రాయటానికి అనుమతివ్వబడినదని నిరూపించేవి)లు మరియు మూడో హదీథ్ (వ్రాయటం నిషేధింపబడినదని నిరూపించేది) పరస్పరం విరుద్ధంగా ఉన్నప్పటికీ ఏకకాలంలో మూడూ నిజమైనవే ఎలా అవుతాయి?

తన సహాబాల(ప్రవక్త సహచరుల)కు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం హదీథ్ లను వ్రాయటానికి అనుమతిచ్చారా లేక నిషేధించారా అనే విషయాన్ని నిర్ణయించడానికి వీలుగా ముస్లిం పండితులు కొన్ని కారణాలను ఇలా ప్రకటించారు.

1. హదీథ్ లు మరియు దివ్యఖుర్ఆన్ సందేశాలు ఒకదానిలో ఒకటి కలసి పోయి తికమక పెట్టవచ్చనే కారణంగా హదీథ్ లు వ్రాయటాన్ని జనరల్ గా ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం నిషేధించి ఉండవచ్చును.

2. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం కు కరక్టుగా వ్రాయగలరనే నమ్మకమున్న కొందరు సహాబాల(ప్రవక్త సహచరుల)ను మాత్రమే హదీథ్ లను వ్రాయటానికి ప్రత్యేకంగా ఆజ్ఞాపించి ఉండవచ్చును.
3. దివ్య ఖుర్ఆన్ అవతవరణ ప్రారంభదశలో హదీథ్ లు వ్రాయటాన్ని నిషేధించి ఉండవచ్చును మరియు దివ్య ఖుర్ఆన్ అవతరణ దాదాపుగా పరిపూర్తవుతున్న దశలో అంటే ఖుర్ఆన్ నమోదవటం పూర్తవుతున్న సమయంలో హదీథ్ లు వ్రాయటానికి ఆజ్ఞాపించి ఉండవచ్చును. అప్పటికే ఎక్కవ మంది సహాబాల (ప్రవక్త సహచరుల)కు హదీథ్ మరియు ఖుర్ఆన్ వచనాలను ఎలా గుర్తించాలో స్పష్టంగా తెలిసిపోయి ఉంటుంది.

## అ) ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం జీవిత కాలంలో వ్రాయబడిన హదీథ్ ల వివరములు:

1. **సత్యమైన పవిత్ర గ్రంథం** - ఇది అబ్దుల్లాహ్ ఇబ్నె అమర్ రదియల్లాహు అన్హుమా వ్రాసినారు. వారు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం యొక్క అనేక హదీథ్ లను ఇందులో నమోదు చేసినారు. దీనిని తన మనమడైన ఉమర్ బిన్ షుయైబ్ కు అందజేశారు.
2. **అలీ బిన్ అబితాలిబ్ (రదియల్లాహు అన్ హు) యొక్క లిఖిత పత్రం** - ఇస్లాంలో ఖైదీలను విడిపించే నియమాలు, మానవ హత్యకు పరిహారంగా ఇవ్వవలసిన సొమ్ము యొక్క లెక్కలు మరియు శరీరావయవముల నష్ట పరిహారపు సొమ్ము యొక్క లెక్కలు కలిగిన ఒక చిన్న లిఖిత పత్రం.
3. **సాద్ బిన్ ఉబాదా (రదియల్లాహు అన్హు) యొక్క లిఖిత పత్రం** వాదోపవాదాల సమయంలో ప్రమాణం చేయటానికి మరియు సాక్ష్యమివ్వటానికి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం అనుమతిచ్చారని సాద్ బిన్ ఉబాదా రదియల్లాహు అన్హు ఉల్లేఖన ఆధారంగా తిర్మిధి తెలిపినారు.
4. **ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహుఅలైహివసల్లం ఉత్తరాల రూపంలో వేర్వేరు ప్రదేశాలలోని తన ప్రజాసేవకులకు, ఉద్యోగులకు పంపిన పరిపాలనా**

**వ్యవహారాల ఆజ్ఞలు** మరియు దానికి సంబంధించిన ఇస్లాం యొక్క నియమ నిబంధనలు.

5. ప్రవక్త **ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉత్తరాల రూపంలో చుట్టుప్రక్కల ఇతర మతాలకు చెందిన నాయకులకు, చక్రవర్తులకు పంపిన ఉత్తరాలు**. వీటిలో ఇస్లాం గురించిన ఉపోద్ఘాతం మరియు ఇస్లాం స్వీకరించమనే ఆహ్వానం పంపబడినది.

6. **ఇతర మతాల వారితో ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం యొక్క శాంతి ఒడంబడికలు**, ప్రాధాన్యమున్న ఒప్పందాలు, పవిత్రమైన వాగ్దానాలు. ఉదాహరణకు యూదు మతస్థులతో మదీనా పట్టణంలో చేసుకున్న శాంతి ఒప్పందాలు.

**7. జవాబుగా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం తమ సహాబా (సహచరు)లకు పంపిన వ్యవహారాల నిర్వహణ మరియు ఇస్లాం ధార్మిక విషయాలు.**

## ఆ) ఋజుమార్గంలో నడిపబడిన ఖలీఫాల (తొలి ఇస్లామీయ రాజ్యపాలకుల) కాలంలో హదీథ్ లను రికార్డు (నమోదు) చేయటం -1వ హిజ్రీ శతాబ్దం 600-700AD

ఈ కాలంలో హదీథ్ లను వ్రాయటం కంటే ఎక్కువగా కంఠస్థం చేయటానికి ప్రాముఖ్యం ఇచ్చేవారు మరియు సహాబా (ప్రవక్త సహచరు)లు హదీథ్ ల గురించి తక్కువగా చర్చించేవారు. ఎందుకంటే వారు దివ్య ఖుర్ఆన్ ను నమోదు చేసే పనికే పూర్తి సమయాన్ని కేటాయించేవారు. మొదటి ఖలీఫా అబుబకర్ సిద్దీక్ రదియల్లాహు అన్హు కాలంలో ఇస్లామియ రాజ్యపు నలువైపుల జరిగిన పలు యుద్ధాలలో అనేక మంది ఖుర్ఆన్ ను కంఠస్థం చేసిన సహాబాలు మరణించటం వలన, మొట్టమొదటి పూర్తి ఖుర్ఆన్ లిఖితప్రతిని సాధ్యమైనంత త్వరగా తయారుచేయటానికే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడినది. ఆ కాలంలో హదీథ్ ల

ద్వారా ప్రస్తావింపబడిన విషయాలను కొన్ని పద్ధతుల ద్వారా సహాబాలు మరియు ఖలీఫాలు అంగీకరించేవారు.

1. ఏదైనా ఇస్లామీయ ధార్మిక విషయం దివ్యఖుర్ఆన్ లో కనబడనప్పుడు లేదా వివరంగా లేనప్పుడు హదీథ్ లలో వెతకడం.

**ఉదాహరణ:** గాబేష్ ఇబ్నె ధుయైబ్ రదియల్లాహు అన్ హు ఇలా తెలిపారు - ఒక ముసలమ్మ ఖలీఫా అబూబకర్ సిద్ధీఖ్ రదియల్లాహు అన్ హు దగ్గరకు వచ్చి తనకు రావలసిన వారసత్వపు హక్కును ఇవ్వమని అడుగుతుంది. దివ్యఖుర్ఆన్ లో దానికి సంబంధించిన ఎటువంటి ఆదేశాలు కనబడలేదని మరియు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం నుండి కూడా ఎటువంటి ఆదేశాలు వినలేదని ఖలీఫా జవాబిస్తారు. తర్వాత మిగిలిన సహాబాలను ఈ విషయం గురించి అడుగుతారు. అక్కడున్న వారిలో నుండి అల్ ముగీరా ఇబ్నె షోబా రదియల్లాహు అన్ హు లేచి నిలబడి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం ఆవిడకు 6వ వంతు ఇవ్వడం చూసానని సాక్ష్యమిస్తారు. అప్పుడు ఖలీఫా ఆ సహాబీతో ఆ సమయంలో ఇంకెవరైనాసాక్ష్యమున్నారా? అని అడుగుతారు. అక్కడున్న వారిలో నుండి ముహమ్మద్ ఇబ్నె సలామా రదియల్లాహు అన్ హు లేచి అల్ ముగీరా సాక్ష్యాన్ని ధృవీకరిస్తారు. అప్పుడు ఖలీఫా అబుబకర్ రదియల్లాహు అన్ హు ఆవిడకు ఇవ్వవలసిన 6వ భాగం ఇచ్చివేస్తారు. (అల్ ధహబీ-తథ్కిరత్ అల్ హఫ్ఫాజ్ p2)

2. దివ్య ఖుర్ఆన్ ద్వారా మరియు ఇస్లామీయ సిద్ధాంతాల ద్వారా హదీథ్ ల పై సమాలోచన చేయటం.

ఒకవేళ దివ్య ఖుర్ఆన్ ఆయత్ లకు గాని ఇస్లామీయ సిద్ధాంతాలకు గాని హదీథ్ వ్యతిరేకమౌతున్నట్లైతే, ఆ హదీథ్ ను తిరస్కరించి, తప్పగా అన్వయించి ఉండవచ్చనే ఉద్దేశంతో దానిని ఆచరించకుండా వదిలివేయటం జరిగేది.

**ఉదాహరణ:** ఉమర్ బిన్ ఖత్తాబ్ మరియు వారి కుమారుడు అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రదియల్లాహు అన్హుమా ఒక హదీథ్ ను ఇలా ఉల్లేఖిస్తున్నట్లుగా ఆయేషా రదియల్లాహు అన్హా విన్నారు-ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం ఇలా సెలవిచ్చారు "బంధువులు శోకిస్తుండటం వలన చనిపోయినవారు శిక్షకు గురౌతారు" ఆవిడ

ఇలా తెలిపారు - "అల్లాహ్ ఉమర్ పై దయ చూపుగాక, నేను అల్లాహ్ పై ప్రమాణం చేసి చెబుతున్నాను, చనిపోయిన వారి కోసం ఏడుస్తున్న బంధువుల కారణంగా అల్లాహ్ ఆ చనిపోయిన విశ్వాసులను శిక్షిస్తాడని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం ఎప్పుడూ చెప్పలేదు. దీనికి సంబంధించి నేను విన్న సరైన హదీథ్ ఇలా ఉన్నది - ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం ఇలా ప్రకటించి ఉన్నారు - చనిపోయిన వారి కోసం ఏడుస్తున్న బంధువుల కారణంగా ఆ చనిపోయిన అవిశ్వాసుల శిక్షను అల్లాహ్ పెంచుతాడు." బుఖారి మరియు ముస్లిం. ముస్లిం హదీథ్ లో ఆయేషా రదియల్లాహుఅన్హా ఇంకా ఇలా చెప్పారని నమోదు చేయబడినది - హదీథ్ ఉల్లేఖనలో వచ్చిన తేడా అబద్ధం వలన కాదు, కాని వినటం లో జరిగిన పొరపాటు వలన అయివుంటుంది.

**హదీథ్ లలో కపటం మరియు అబద్ధం కనిపించడం:**

మూడవ ఖలీఫా ఉత్మాన్ బిన్ అఫ్ఫాన్ రదియల్లాహు అన్హు హత్య తర్వాత ముస్లింలలో భేదాభిప్రాయాలు మొదలై, పోట్లాటలు ప్రారంభమైనవి. స్వంత రాజకీయ ప్రయోజనాల కోసం మరియు తమ తమ అవసరాలను తీర్చుకోవటానికి కొంతమంది స్వార్ధపరులు హదీథ్ ల పదాలను మార్చటం, అబద్ధపు హదీథ్ లను కల్పించటం ప్రారంభమైనది. ఈ పరిస్థితులలో నుండి వాస్తవమైన హదీథ్ లను కాపాడటానికి సహాబాలు (ప్రవక్త సహచరులు)కూడా గట్టిగా ప్రయత్నించటం మొదలుపెట్టారు. తమ ముందుకు వచ్చిన ప్రతి హదీథ్ యొక్క సనన్(ఉల్లేఖకుల పరంపర) మరియు మతన్ (హదీథ్ లోని అసలు విషయం) లను క్షుణ్ణంగా పరిశీలించి, కపటమైన మరియు అబద్ధమైన హదీథ్ లను రద్దుచేసి, నిజమైన హదీథ్ లను సేకరించటం ప్రారంభించారు. ఈ అత్యంత బాధ్యతాకరమైన కార్యక్రమంలో అంటే హదీథ్ నిజానిజాలు పరీక్షించటం లో క్రింద పేర్కొనబడిన పద్ధతులను, నియమాలను వారు అనుసరించారు.

1. హదీథ్ ను ఉల్లేఖించిన వారి గుణగణాల గురించి సహాబాలు ప్రశ్నించటం ప్రారంభమైనది. దీనికి పూర్వం ఉల్లేఖకులందరినీ నమ్మదగినవారుగా మరియు ప్రామాణికమైన వారుగా విశ్వసించేవారు.
2. సామాన్య ప్రజలు ఉల్లేఖకుల నుండి విన్న హదీథ్ లను వెంటనే స్వీకరించకుండా సావధానంగా పరిశీలించిన తర్వాతే విశ్వసించేటట్లుగా సహాబాలు ప్రోత్సహించారు. దైవభీతి, దైవభక్తి గల, సత్యవంతులుగా మరియు ప్రామాణికత గలవారుగా ప్రసిద్ధిచెందిన, నిష్ఠాపరులైన ఉల్లేఖకుల నుండి మాత్రమే హదీథ్ లను ప్రజలు స్వీకరించేటట్లుగా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. దీని ద్వారా **జర్ మరియు తాదీల్** సైన్స్ అంటే ఉల్లేఖకులను విశ్వసించటానికి అవసరమైన పరీక్షలు జరపే సైన్స్ (విజ్ఞానశాస్త్రం) ఉనికి లోనికి వచ్చినది.
3. హదీథ్ యొక్క ప్రామాణికతను నిర్ధారించటానికి దూర దూర ప్రాంతాలకు ప్రయాణించటం - సహాబాలు ఒకరి నుండి విన్న హదీథ్ లోని నిజానిజాలు తెలుసుకోవటానికి, ఎన్ని కష్టాలెదురైనా సరే అదే హదీథ్ గురించి జ్ఞానం ఉన్న మరొకరి వద్దకు కూడా ప్రయాణించి, అందులోని ప్రామాణికతను పూర్తిగా పరీక్షించేవారు.
4. ఇంకా ఒకే హదీథ్ ను గనుక వేర్వేరు యోగ్యులైన ఉల్లేఖకర్తలు తెలిపి ఉన్నట్లైతే, సహాబాలు వాటిని పోల్చిచూసుకునేవారు. పోలిక సరిపోతేనే ఆ హదీథ్ ను స్వీకరించేవారు. పోలిక సరిపోకపోతే తిరస్కరించేవారు.

కాబట్టి ఆ కాలంలో హదీథ్ లను రెండు రకాలుగా విభజించారు.

1. ప్రామాణికమైనవి - స్వీకరింపబడిన హదీథ్ లు
2. అప్రామాణికమైనవి - తిరస్కరింపబడిన హదీథ్ లు

## ఇ) 2వ హజ్రీ శతాబ్ద కాలంలో (700-800AD) హదీథ్ లను అధికారికంగా నమోదు (రికార్డు) చేయటం

## పరిపక్వత (సంపూర్ణత) స్థాపితమైన కాలం

హదీథ్ సైన్స్ ఈకాలంలోనే పూర్తయినది. దీనిని క్రింది విధంగా వర్ణించవచ్చును.

**1. అధికారికంగా హదీథ్ లను రికార్డు చేయటం.**

అల్ బుఖారి ఇలా తెలిపారు - ముస్లింల ముఖ్య పండితుడైన అబిబకర్ ఇబ్నె హజమ్ కు అప్పటి ముస్లింల ఖలీఫా అయిన ఒమర్ ఇబ్నె అబ్దుల్ అజీజ్ (100 – 102 హిజ్రీ అంటే 700 – 800 AD) ఇలా సందేశం పంపారు - ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం యొక్క నిజమైన హదీథ్ లను వెతికి ఒకచోట వ్రాయండి. ఎందుకంటే హదీథ్ వేత్తల మరణం వలన కాలక్రమంలో ఆ గొప్ప జ్ఞానసంపదను పోగొట్టుకుంటామేమో అని భయపడుతున్నాను. (అల్ బుఖారి 1:27)

కాబట్టి ముస్లిం పండితులు సరైన హదీథ్ లను సేకరించి, పుస్తకాల రూపంలో వ్రాయటం ప్రారంభించారు. వాటిలో కొన్ని క్రింద పేర్కొనబడినవి.

- 🕮 మామర్ ఇబ్నె రాషిద్ హదీథ్ గ్రంథం 154 హిజ్రీ (777 AD)
- 🕮 సుఫ్యాన్ అల్ థౌరి హదీథ్ గ్రంథం 161 హిజ్రీ (784 AD)
- 🕮 సుఫ్యాన్ ఇబ్నె ఒయైనా హదీథ్ గ్రంథం 198 హిజ్రీ (821 AD)
- 🕮 హమ్మాద్ ఇబ్నె సలామా తక్సీమి గ్రంథం 167హిజ్రీ (790 AD)
- 🕮 అబ్దుల్ రజ్జాఖ్ తక్సీమి గ్రంథం 211హిజ్రీ (834 AD)
- 🕮 అల్ మువత్తా(ఇమాం మలిక్)- పైవాటన్నింటిలోకి ఎక్కువ యోగ్యమైనది.

**2. హదీథ్ సరైనదా కాదా అనే పరిశోధనలలో అభివృద్ధి (జర్ & తాదీల్ సైన్స్) మరియు ఉల్లేఖకుల గుణగణాలను ప్రశ్నించటం**

ఈ విషయంలో దిగువ పేర్కొన్న కొందరు పండితులు చాలా ప్రసిద్ధిచెందారు.

* షొబా ఇబ్నె అల్ హజ్జాజ్ - 160 హిజ్రీ (783 AD)
* సుఫ్యాన్ అల్ థౌరి - 161 హిజ్రీ (784 AD)
* అబ్దుల్ రహ్మాన్ ఇబ్నె మహ్దీ 198 హిజ్రీ (821 AD)

**3. యోగ్యులుగా ప్రసిద్ధిచెందని వారి హదీథ్ ఉల్లేఖనలను తిరస్కరించటం**

**4. హదీథ్ ఉల్లేఖనలను నిర్ధారించటానికి షరతులు కనిపెట్టడం**

ఈ షరతులను తయారు చేసిన మొదటి పండితుడు ఇమామ్ అల్ జొహ్రి. వీటిని పుస్తకరూపంలో వ్రాయకుండానే బోధించేవారు,

5. **అల్ రిసాలా ప్రతి** - ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం యొక్క హదీథ్ లను స్వీకరించటానికి ఇమామ్ షాఫయి కొన్ని హదీథ్ షరతులను వ్రాసినారు.

## ఈ) 3వ హజ్రీ శతాబ్దం (800-900AD) నుండి 4వ హిజ్రీ శతాబ్దపు మధ్య కాలం హదీథ్ లకు స్వర్ణయుగం

ఈ కాలం సరైన హదీథ్ లను ఒకచోట సేకరించటానికి మరియు హదీథ్ విజ్ఞాన గ్రంథాలు తయారుకావటానికి సాక్ష్యంగా నిలచినది. హదీథ్ విజ్ఞానశాస్త్రం అనేక విభాగాలుగా అభివద్ధి చెందినది. పురుష ఉల్లేఖకుల హదీథ్ లే ఉన్నటువంటి (అతి తక్కువ సంఖ్యలో మహిళా ఉల్లేఖకుల హదీథ్ ఉన్నటువంటి) పురుష హదీథ్ విజ్ఞానశాస్త్రం సమకూర్చారు. అందులో ఉల్లేఖకుల స్థితిగతులు, వారి రాజకీయ పూర్వరంగం, వ్యక్తిగత జీవితవిధానం మొదలైన అనేక విషయాలు చేర్చటం జరిగినది. ఎలాల్ అల్ తిర్మిధి అనే గ్రంథంలో ఇమామ్ తిర్మిధి హదీథ్ లకు సంబంధించిన వివిధ సమస్యలను వివరంగా చర్చించారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన అనేక హదీథ్ గ్రంథాలు ఈ కాలంలోనే వ్రాయబడినాయి. అవి ఈనాటికీ అందరికీ అందుబాటులో ఉన్నాయి. వాటిలో

- ✓ కొన్ని కేవలం విశ్వసనీయమైన(సహీహ్) హదీథ్ లు మాత్రమే ఉన్న గ్రంథాలున్నాయి,
- ✓ ఇంకొన్ని విశ్వసనీయమైన మరియు స్వీకరించగలిగే అర్హతలు గల హదీథ్ లున్న గ్రంథాలున్నాయి,
- ✓ మరికొన్ని విశ్వసనీయమైన, స్వీకరించగలిగే అర్హతలు గల మరియు బలహీనమైన ఆధారాల హదీథ్ లున్న గ్రంథాలు కూడా ఉన్నాయి, వీటికి ఉదాహరణ -

- 🕮 సహీహ్ బుఖారీ (విశ్వసనీయమైనది హదీథ్ లు మాత్రమే ఉన్న గ్రంథం- Only Authentic hadith)
- 🕮 సహీహ్ ముస్లిం (విశ్వసనీయమైన హదీథ్ లు మాత్రమే ఉన్న గ్రంథం- Only Authentic hadith)
- 🕮 సునన్ దావూద్ (విశ్వసనీయమైన, స్వీకరించగలిగే అర్హతలు గల మరియు బలహీనమైన ఆధారాల హదీథ్ లు కలసి ఉన్న గ్రంథం - mix of Authentic ,Acceptable and weak hadith)
- 🕮 సునన్ అల్ తిర్మిధి (విశ్వసనీయమైన, స్వీకరించగలిగే అర్హతలు గల మరియు బలహీనమైన ఆధారాల హదీథ్ లు కలసి ఉన్న గ్రంథం - mix of Authentic ,Acceptable and weak hadith)
- 🕮 సునన్ అన్ నిసాయి (విశ్వసనీయమైన, స్వీకరించగలిగే అర్హతలు గల మరియు బలహీనమైన ఆధారాల హదీథ్ లు కలసి ఉన్న గ్రంథం - mix of Authentic ,Acceptable and weak hadith)
- 🕮 సునన్ ఇబ్నె మాజా (విశ్వసనీయమైన, స్వీకరించగలిగే అర్హతలు గల మరియు బలహీనమైన ఆధారాల హదీథ్ లు కలసి ఉన్న గ్రంథం - mix of Authentic ,Acceptable and weak hadith)

ఇంకా అనేక హదీథ్ గ్రంథాలు మరియు హదీథ్ విజ్ఞానశాస్త్ర గ్రంథాలు ఈ కాలంలోనూ, తర్వాత కాలాల్లోనూ వ్రాయబడినాయి. కాని కేవలం ఈ కాలంలో వ్రాయబడిన హదీథ్ గ్రంథాలు మాత్రమే విశ్వసనీయమైనవిగా (authentic) ప్రత్యేక గుర్తింపు పొందాయి.

## ఉ) 4వ హిజ్రీ శతాబ్దం మధ్య కాలం నుండి నేటి వరకు - సంపూర్ణంగా హదీథ్ విద్య అభివృద్ధి చెందిన కాలం

ఈకాలంలో హదీథ్ విద్య మరియు హదీథ్ సైన్స్ (విజ్ఞానశాస్త్ర) గ్రంథాలు పూర్తిగా ప్రపంచం మొత్తం వ్యాపించాయి. ఇస్లాం లో వాటి విషయ ప్రాముఖ్యతను బట్టి వివిధ అధ్యాయాలుగా (అంటే ఖుర్ఆన్ అవతరణ, విశ్వాసం, నమాజులు, దానం, ఉపవాసం, హజ్, లావాదేవీలు, ఇతర వ్యవహారాలు, శిక్షలు, జుర్మానాలు,మొదలైనవి) సమకూర్చ బడినాయి. ఇంకా వీటి సారాంశాన్ని

మరియు వివరణను ఇతర పండితులు పేర్వేరు గ్రంథాలుగా తయారుచేశారు.
ఉదాహరణకు -

- 🕮 ఫతహ్ అల్ బారి ( సహీహ్ బుఖారి వివరణ) - ఇమామ్ ఇబ్నె హజర్ 852హిజ్రీ (1475 AD)
- 🕮 అల్ మిన్ హజ్ (సహీహ్ ముస్లిం వివరణ) - ఇమామ్ అన్ నవావీ 676హిజ్రీ (1299 AD)
- 🕮 హదీథ్ విజ్ఞానశాస్త్రాల పరిచయం- ఇమామ్ ఇబ్నె అల్ సలాహ్ 643హిజ్రీ (1266 AD)
- 🕮 హదీథ్ విజ్ఞాన శాస్త్రాలు(వివరణ) - ఇమామ్ అల్ సియూతి 911 హిజ్రీ (1534 AD)

## హదీథ్ రకాలు

విశ్వసనీయతను బట్టి మూడు రకాలైన హదీథ్ లు ఉన్నాయి.

1. సహీహ్ హదీథ్ లు (పూర్తిగా విశ్వసించదగినవి - Authentic)

హదీథ్ ను రికార్డు చేసిన మొదటి ఉల్లేఖకుడి (అల్ బుఖారి లేక ముస్లిం) నుండి చిట్టచివరి ఉల్లేఖకుడి వరకు అంటే ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం వరకు ఒకరి నుండి మరొకరి మధ్య, ఉల్లేఖకుల వరుసక్రమంలో ఎటువంటి అంతరాయం (బ్రేక్) లేకుండా ఉన్న హదీథ్ లు. ఇంకా ఈ హదీథ్ లన్నీ పూర్తిగా నమ్మదగిన మరియు యోగ్యులైన ఉల్లేఖకులు తెలిపినవే.

2. హసన్ హదీథ్ లు (స్వీకారయోగ్యమైన హదీథ్ లు - Acceptable)

హదీథ్ ను రికార్డు చేసిన మొదటి ఉల్లేఖకుడి (అల్ తిర్మథి) నుండి చిట్టచివరి ఉల్లేఖకుడి వరకు అంటే ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం వరకు ఒకరి నుండి మరొకరి మధ్య, ఉల్లేఖకుల వరుసక్రమంలో ఎటువంటి అంతరాయం (బ్రేక్) లేకుండా ఉన్న హదీథ్ లు. వీటిని ఉల్లేఖించిన వారు కూడా పూర్తిగా నమ్మకమైనవారే కాని తక్కువ యోగ్యులు.

3. బలహీనమైన హదీథ్ లు(స్వీకరింపలేనివి లేక తిరస్కరింపబడినవి) సమస్యలున్న మరియు ఉల్లేఖకుల వరుసక్రమంలో అంతరాయం (మధ్యలో ఒకరు లేక ఒకరి కన్నా ఎక్కువ ఉల్లేఖకుల పేర్లు తప్పిపోవటం) ఉన్న హదీథ్ లు. ఒకరు లేక ఒకరి కన్నా ఎక్కువ ఉల్లేఖకులు నమ్మకమైనవారు కాకపోవటం అంటే వయస్సు భారం వలన ఆలోచనాశక్తి తగ్గినవారు, రికార్డు చేసిన వ్రాతప్రతులు పోగొట్టుకున్నవారు, అసత్యవంతులుగా ప్రసిద్ధి చెందిన వారు, అపరిచిత ఉల్లేఖకులు.

## ప్రశ్నలు

01.ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లమ్) కాలంలోనే హదీథ్ లను రికార్డు (నమోదు) చేయటం మొదలైనదా?

02. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం హదీథ్ లను వ్రాయటానికి అనుమతిచ్చారా లేక నిషేధించారా అనే విషయాన్ని నిర్ణయించడానికి వీలుగా ముస్లిం పండితులు ప్రకటించిన కారణాలేవి?

03.ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం జీవితకాలంలోనే వ్రాయబడిన హదీథ్ ప్రతుల వివరాలు తెలుపండి.

04.మొదటి హిజ్రీ శతాబ్దంలో హదీథ్ ల నిజానిజాలు పరీక్షించటానిక ఏ పద్ధతులను అనుసరించారు?

05.మొదటి హిజ్రీ శతాబ్దంలో హదీథ్ లను ఎన్ని రకాలు గా విభజించారు?

06.రెండవ హిజ్రీ శతాబ్దంలో హదీథ్ ల ప్రాముఖ్యత ఏమిటి?

07.రెండవ హిజ్రీ శతాబ్దంలో వ్రాయబడిన హదీథ్ గ్రంథాలను పేర్కొనండి?

08.హదీథ్ సరైనదా కాదా అనే పరిశోధనలలో ప్రసిద్ధిచెందిన వారి పేర్లు?

09.హదీథ్ ఉల్లేఖనలను నిర్ధారించటానికి షరతులు కనిపెట్టిన మొదటి హదీథ్ వేత్త ఎవరు?

10.హదీథ్ లను స్వీకరించటానికి ఇమామ్ షాఫయి వ్రాసిన ప్రతి పేరు?

11.హదీథ్ లకు స్వర్ణయుగమని ప్రసిద్ధి చెందిన కాలమేది?

12.3వ హిజ్రీ శతాబ్దంలో వ్రాయబడిన ప్రఖ్యాత 6 హదీథ్ గ్రంథాలేవి? అవి ఎటువంటి హదీథ్ లు కలిగి ఉన్న గ్రంథాలు?

13.ఏ హిజ్రీ శతాబ్దంలో వ్రాయబడిన హదీథ్ గ్రంథాలు విశ్వసనీయమైనవిగా (authentic) ప్రత్యేక గుర్తింపు పొందాయి?

14.హిజ్రీ 4వ శతాబ్దం తరువాత వచ్చిన ప్రఖ్యాత హదీథ్ గ్రంథాలేవి?

15.బుఖారీ & ముస్లిం హదీథ్ గ్రంథాలకు మరియు ఇతర హదీథ్ గ్రంథాలకు ఉన్న ముఖ్యమైన తేడా ఏమిటి?

16.ఎన్ని రకాలైన హదీథ్ లున్నాయి? వివరంగా తెలుపండి.

17. రదియల్లాహు అన్ హు అంటే అర్థం ఏమిటి?ఎవరి పేరు వచ్చిన ఎడల దీనిని పలుక వలెను? మూడు ఉదాహరణలు ఇవ్వవలెను.

ఈ కోర్సు పాఠ్యపుస్తకంలో మీకు ఎటువంటి తప్పులు కనబడినా, దీనిని ఇంకా మంచిగా తీర్చిదిద్దటానికి ఏమైనా సలహాలు ఇవ్వాలనుకున్నా, వెంటనే సంప్రదించండి - teluguwebmaster@gmail.com. దీని అనువాదంలో, పునర్విమర్శలో పాలుపంచుకున్న సోదరులందరి కృషి అల్లాహ్ స్వీకరించుగాక! ముఖ్యంగా షేఖ్ నజీర్ అహ్మద్ గారు మరియు గోదావరిఖని వాస్తవ్యులైన జుల్ఫి దావా సెంటరులోని షేక్ నశీరుద్దీన్ గారు చేసిన ఎనలేని సేవలకు అల్లాహ్ తప్పక అనేక రెట్ల పుణ్యాలు ప్రసాదించుగాక!ఆమీన్. మరిన్ని ఇస్లామీయ రచనలకు www. Islamhouse.com సందర్శించండి.